జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

స్టేట్ రౌండప్
STATE ROUNDUP

సోమవారం 14 సెప్టెంబర్ 2025 www.prajajyothinews.com పేజీలు :10

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



చేవెళ్ల సెప్టెంబర్ 14(ప్రజా జ్యోతి): రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.... మొయినాబాద్ మండలం నక్కలపల్లి గ్రామానికి చెందిన వడ్డె మల్లేష్ (35) ట్రాక్టర్ డోజర్ డ్రైవర్ గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఆదివారం పనినిమిత్తం నక్కలపల్లి గ్రామం నుంచి చేవెళ్లకు బైక్ పై వస్తుండగా ఫరా ఇంజనీరింగ్ కళాశాల సమీపంలో చేవెళ్ల నుంచి షాబాద్ వెళ్తున్న లారీని బైక్ ఢీ



# గ్యాస్ సిలిండర్ల ... అక్రమ దందా

## అధికారుల నిర్లక్ష్యం, నష్టపోతున్నా ప్రజలు

పరిగి, సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి) :పరిగి మండలంలో గ్యాస్ సిలిండర్ల విక్రయాల్లో జరుగుత˘న్న అక్రమాలు సామాన్య ప్రజల జీవితాలను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయని పరిగి హ్యూమన్ రైట్స్ పబ్లిక్ ప్రొటెక్షన్ సర్వీస్ (హెచ్ ఆర్ పిఎస్) ఆరోపించింది. ప్రభుత్వం నిర్ణయించిన ధర ప్రకారం కమర్షియల్ సిలిండర్ (19 %ఎస్త్ర%) ధర ?1835, డొమెస్టిక్ సిలిండర్ (14.2 %ఎస్త్ర%) ధర ?913.50. అయినప్ప టికీ, అనేక ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు, టీ స్టాళ్లు, హోటళ్లు రెస్టారెంట్లు మొద˘లగునవి తక్కువ ధర కారణంగా చట్ట విరుద్ధంగా డొమెస్టిక్ సిలిండర్లు వాడుతూ, వ్యాపార అవసరా లకు వినియో స్తున్నారని ఒక పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ పరిస్థితి వలన ఒకవైపు కమర్షియ˘ ల్ సిలిండర్లకు డిమాండ్ తగ్గిపోతుండగా, మం ˘వైపు డొమెస్టిక్ సిలిండర్లను బ్లాక్‌లో నిల్వ చేసి, అధిక ధరలకు విక్రయించే అక్రమ వ్యాపారం విస్తరిస్˘ం దని తెలిపారు. ఇలాం టి పరిస్థితులపై సంబంధిత అధికారులు పెద్దగా స్పందించకపోవడం

## నిజాయితీ రాజకీయాలు రైతులతోనే..



**నిజాయితీ రాజకీయాలు రైతులతోనే**

**25 మంది రైతులకు ఆత్మీయ సత్కారం**

**యూత్ ఫర్ యాంటీ కరప్షన్ ఆధ్వర్యంలో నిర్వహణ**

**హాజరైనా సిబిఐ మాజీ జెడి లక్ష్మినారాయణ, ఆర్పీ పట్నాయక్, బక్కని నర్సింహులు**

హైదరాబాద్ రైతును బ్రతికించాలి.. రైతును కాపాడాలి.. రైతుకు అండగా ఉండాలనే నినాదంతో యూత్ ఫర్ యాంటీ కరప్షన్ సంస్థ చేస్తున్న వినూత్న కార్యక్రమాలలో భాగంగా సెప్టెంబర్ 14 అదివారం అన్నదాతకు ఆత్మీయ సత్కారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యూత్ ఫర్ యాంటీ కరప్షన్ ఫౌండర్ రాజేంద్ర పల్నాటి అధ్యక్షత వహించగా సిబిఐ మాజీ జెడి లక్ష్మినారాయణ, మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు, సంగీత దర్శకులు ఆర్పీ పట్నాయక్, మాజీ అగ్రికల్చర్ ఆఫీసర్ అశోక్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

## శస్త్రచికిత్సలో కచ్చితత్వం, ఆధునికతపై దృష్టి



Dr Saseendar, Sr. Consultant Arthroscopy Surgeon, CARE Spoorthi Injury Centre and SRM Globa
nai; Dr Swapnil M. Keny, Pediatric Orthopedic & Pediatric Spince Surgeon, Sir JJ Group of Hospitals, M
n Aachi, Course Director, AAS and Senior Ortho & Joint Replacement Surgeon, Apollo Hospitals, Secu



## .ఉచిత వైద్య శిబిరాలతో పేదలకు ఎంతో మేలు..

సికింద్రాబాద్ సెప్టెంబర్ 14 (ప్రజా జ్యోతి) ఉచిత వైద్య శిభిరాలతో పేద ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని వారు వాటిని సద్వినియోగం చేసుకోవాలని సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కోరారు.ఆదివారం బన్సీలాల్ పేట డివిజన్ మేకలమండిలోని ప్రభుత్వ పాఠశాలలో బద్రి విశాల్ పన్నాలాల్ పిట్టి,అగర్వాల్ సేవాదల్ సంస్థల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా హెల్త్ క్యాంప్ ను ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు

## ప్రజా సమస్యల పరిష్కారమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

### - దిల్ కుష్ నగర్ లో స్థానిక సమస్యలపై పర్యటించిన టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 14 (ప్రజా జ్యోతి) :** ప్రజా సమస్యల పరిష్కారమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని టిపిసిసి ఉపాధ్యక్షుడు, జహీరాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ బండి రమేష్ అన్నారు. ఆదివారం కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలోని బాలనగర్ డివిజన్ దిల్ కుష్ నగర్ లో ఆయన స్థానిక నాయకులతో కలిసి పెద్దఎత్తున పాదయాత్ర నిర్వహించారు. స్థానికులు ప్రస్తావించిన ప్రతి సమస్యను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. అక్కడికక్కడే వాటి పరిష్కారం కోసం సంబంధిత అధికారులతో మాట్లాడారు. వీధి దీపాలు, రహదారులు వరదనీటి పారుదల కాలువ నిర్మాణం వంటి పనులను స్థానికులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. వీటితోపాటు స్థానికంగా రాత్రిపూట కొంతమంది పోకిరిగాళ్లతో శాంతిభద్రత సమస్య తలెత్తుందన్న విషయమై రమేష్ ఇటు జిహెచ్ఎంసి అధికారులతో అటుపోలీస్ అధికారులతో మాట్లాడారు. వెంటనే ఆయా సమస్యల పరిష్కారం కోసం అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ పాదయాత్ర కొనసాగుతుందని సమస్యకు పూర్తిగా పరిష్కారం లభించే వరకు తను బస్తీల్లో పర్యటిస్తూనే ఉంటానని ఈ సందర్భంగా రమేష్ పేర్కొన్నారు. నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మార్కెటింగ్ కమిటీ మెంబెర్స్, టెంపుల్ కమిటీ మెంబర్స్ ,బ్లాక్ అద్యక్షులు, బ్లాక్ మహిళా అధ్యక్షురాలు, డివిజన్ అధ్యక్షులు, డివిజన్ మహిళా అధ్యక్షురాలు , యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, మైనారిటీ నాయకులు, ఎస్సీ సెల్ నాయకులు, బీసీ సెల్ నాయకులు, సేవ్ దళ్ నాయకులు, కార్యకర్తలు, కాంగ్రెస్ పార్టీ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నందకుమార్ యాదవ్ నివాసానికి విచ్చేసిన బండారు దత్తాత్రేయ



**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 14 (ప్రజాజ్యోతి):** ఉమ్మడి రంగారెడ్డి జిల్లా పరిషత్ మాజీ వైస్ ఛైర్మన్ నందకుమాకుమార్ యాదవ్ సతీమణి అనురాధ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలిసుకున్న కేంద్ర మాజీ మంత్రి, హిమాచల్ ప్రదేశ్, హర్యానా రాష్ట్రాల మాజీ గవర్నర్ పెద్దలు బండారు దత్తాత్రేయ శేరిలింగంపల్లి గ్రామం రేయిన్ ట్రీ అబాడ్ లోని నందకుమార్ యాదవ్ ఇంటికి వచ్చి వారిని పరామర్శించారు.అనురాధ త్వరగా కోలువాలని భగవంతున్ని ప్రార్ధిస్తున్నట్టు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు చింతకింది గోవర్ధన్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి తోపుగొండ మహిపాల్ రెడ్డి, నాయకులు రాఘవేందర్ రావు, శాంతిభూషణ్ రెడ్డి, విజయలక్ష్మి, రమణీయమ్మ, రాధ మూర్తి, సత్యనారాయణ, శ్రీనివాస్ రెడ్డి, కుమార్, పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**చేవెళ్ల సెప్టెంబర్ 14(ప్రజా జ్యోతి):**



రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.... మొయినాబాద్ మండలం నక్కలపల్లి గ్రామానికి చెందిన వద్దె మల్లేష్ (35) ట్రాక్టర్ డోజర్ డ్రైవర్ గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఆదివారం పనినిమిత్తం నక్కలపల్లి గ్రామం నుంచి చేవెళ్లకు బైక్ పై వస్తుండగా ఫరా ఇంజనీరింగ్ కళాశాల సమీపంలో చేవెళ్ల నుంచి షాబాద్ వెళ్తున్న లారీని బైక్ ఢీకొట్టడంతో వద్దే మల్లేష్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య సరిత, ముగ్గురు పిల్లలు ఉన్నారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

# డ్రైనేజీ మ్యాన్ హెూల్ పనుల పరిశీలన

### - జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహ్మారెడ్డి



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** మన్సూరాబాద్ డివిజన్ హాయత్నగర్ ఆర్టీసీ కాలనీలో భూమి లోపల కుంగిన డ్రైనేజీ మ్యాన్ హెూల్ వలన లెక్చరర్స్ కాలనీ, వినాయక్ నగర్ కాలనీ, వినాయక నగర్ కాలనీ ఫేస్ -2, ఆర్టీసీ కాలనీ మరియు ఆర్టీసీ ఎక్స్టెన్షన్ నుండి వచ్చే డ్రైనేజీ నీరు ఎక్కడికక్కడ మాన్యువల్స్ పొంగుతుండడంతో దగ్గరుండి జలమండలి యంత్రాంగంతో జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్,స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి మరమ్మత్తుల పనులు చేయించడం జరిగింది..ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ గత రెండు,మూడు రోజుల క్రితం నుండి కురిసిన భారీ వర్షాల కారణంగా డ్రైనేజీ మాన్ హెూల్స్ లో వివిధ వ్యర్థ పదార్థాలు ఉండడంతో ఒక్కసారిగా ఆర్టీసీ కాలనీ సాయిబాబా దేవాలయం, వినాయక్ నగర్ కాలనీ రోడ్డు నెం:-17 మరియు వి ఎన్ సి రోడ్ నెంబర్ 29,30,31 రోడ్లన్నీ డ్రైనేజీ నీళ్లతో చెరువుల తలపించడంతో తీవ్ర ఇబ్బంది ఎదుర్కొన్న సమస్యను తాత్కాలిక పరిష్కారం చేయడం జరిగింది. అదేవిధంగా రోడ్లపై పొంగుతున్న డ్రైనేజీ సమస్య ఎక్కడి నుండి అని పర్యవేక్షించగా ఆర్టీసీ కాలనీ మెయిన్ రోడ్డు నెం:-4 లో నుండి వెళ్లే ట్రంక్ లైన్ 16 ఫీట్ల లోతు గల మాన్ హెూల్ కుంగిపోవడం వలన సమస్య ఏర్పడిందని జలమండలి అధికారులు వెంటనే స్పందించి పనులు వేగవంతంతో కొనసాగించడం జరుగుతుంది. దాదాపు ఐదు కాలనీలలో పొంగుతున్న డ్రైనేజీ సమస్య పరిష్కారం కావడంతో పాటు శాశ్వత పరిష్కారంగా కొన్ని లైన్లు డైవర్షన్ చేయడం వలన మళ్ళీ సమస్య ఏర్పడకుండా ఉండే విధంగా పరిష్కారం చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో జలమండలి అధికారి మేనేజర్ రాజు,రాజేందర్ బాబు మరయు కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు కళ్ళెం శంకర్ రెడ్డి,లక్ష్మణ్ గౌడ్,రుక్మారెడ్డి,రమణ,గుర్రం బలరెడ్డి, యాదగిరి గౌడ్,పి.ప్రవీణ్ గౌడ్ మరయు కాలనీ వాసులు,బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శస్త్రచికిత్సలో కచ్చితత్వం, ఆధునికతపై దృష్టి

### - అపోలో హాస్పిటల్ సీనియర్ ఆర్థో, జాయింట్ రీప్లేస్‌మెంట్ సర్జన్ డాక్టర్ ఎన్ సోమశేఖర్ రెడ్డి

### - ఆర్థోప్లాస్టీ ఆర్థోస్కోపీ సమ్మిట్ 2025



**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 14 (ప్రజాజ్యోతి):** శస్త్రచికిత్సలో కచ్చితత్వం, ఆధునికతపై దృష్టి సారించామని అపోలో హాస్పిటల్స్ సీనియర్ ఆర్థో, జాయింట్ రీప్లేస్మెంట్ సర్జన్, ఆర్థోప్లాస్టీ ఆర్థోస్కోపీ సమ్మిట్ ఆర్గనైజింగ్ ఛైర్మన్ డాక్టర్ ఎన్ సోమశేఖర్ రెడ్డి తెలిపారు.తెలంగాణ ఆర్థోస్కోపీ సొసైటీ (హైదరాబాద్), ట్విన్ సిటీస్ ఆర్థోపెడిక్ సొసైటీ (టీసీఓఎస్), తెలంగాణ ఆర్థోపెడిక్ సర్జన్స్ అసోసియేషన్ సహకారంతో అపోలో హాస్పిటల్స్ ఆధ్వర్యంలో జూబ్లీ హిల్స్లోని అపోలో ఇన్స్టిట్యూట్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చ్ లో 9వ ఆర్థోప్లాస్టీ ఆర్థోస్కోపీ సమ్మిట్ 2025 నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువ ఆర్థోపెడిక్ సర్జన్లకు సరైన శస్త్రచికిత్స నైపుణ్యాలు మెరుగుపరచడంలో భాగంగా నాలెడ్జ్, ప్రాక్టికల్ స్కిల్స్ పెంచేందుకు ఈ శిక్షణా కార్యక్రమాన్ని రూపొందించామని చెప్పారు.ఈ కాన్ఫరెన్స్ లో అందించబడే జ్ఞానంపై డెలిగేట్ల నుంచి సానుకూల స్పందన లభిస్తుందన్నారు. ఎంతో మంది విద్యార్థులు తమ శస్త్రచికిత్స కచ్చితత్వాన్ని, నైపుణ్యాన్ని మెరుగుపరచుకునేందుకు ఇది ఉపకరించిందని తెలిపారు. ఈ సంవత్సరం సమ్మిట్‌లో మోకాలు, హిప్ రీప్లేస్‌మెంట్ శస్త్రచికిత్స అవసరం లేకుండానే జాయింట్ సమస్యలకు చికిత్స చేయడానికి వినూత్న విధానాలపై దృష్టి సారించామన్నారు. జాయింట్స్ మధ్య కార్టిలేజ్‌ను పునరుత్పత్తి చేసే నూతన సాంకేతికతలపై నిపుణుల చర్చలు జరిగాయన్నారు. ఇవి శస్త్రచికిత్స అవసరం లేని రోగులకు ఉపశమనం కలిగించే మార్గాలను సూచించాయని తెలిపారు. అదనంగా జాయింట్ మార్పిడి శస్త్రచికిత్స తప్పనిసరి అయిన సందర్భాల్లో రోబోటిక్ సహాయంతో చేసే శస్త్రచికిత్సల తాజా పురోగతులను పరిశీలించామన్నారు. వాటిని సంప్రదాయ పద్ధతులతో పోల్చి చర్చించామన్నారు. మా లక్ష్యం ఆర్థోపెడిక్ చికిత్సల్లో కొత్త పరిధులను విస్తరింప చేయడమన్నారు. ప్రతి రోగి వేగంగా కోలుకోవాలన్నారు.ఈ సందర్భంగా అపోలో హాస్పిటల్స్ సీనియర్ ఆర్థో, జాయింట్ రీప్లేస్మెంట్ సర్జన్, ఆర్థోప్లాస్టీ ఆర్థోస్కోపీ సమ్మిట్ కోర్సు డైరెక్టర్ డాక్టర్ మిథిన్ ఆచి మాట్లాడుతూ ఆర్థోపెడిక్ చికిత్సల్లో అత్యాధునిక పురోగతులను ప్రత్యేకంగా చర్చించామన్నారు. జాయింట్ సమస్యల చికిత్సను కొత్తగా రూపాంతరం చేస్తున్న తాజా శస్త్రచికిత్సా విధానాలపై ప్రత్యేకంగా దృష్టి సారించామన్నారు. ముఖ్యంగా జాయింట్ రీప్లేస్మెంట్ శస్త్రచికిత్సల్లో రోబోటిక్స్ పాత్రపై అవగాహన, మోకాలి కార్టిలేజ్ గాయాలకు చికిత్స చేసే సింగిల్ స్టేజ్ విధానంపై మాట్లాడామన్నారు. ఇది ఆర్థ్రైటిస్ ప్రారంభాన్ని నివారించేందుకు ఉపయోగపడుతుందని పేర్కొన్నాం. జాయింట్ ను కాపాడే అత్యాధునిక పద్ధతులు, భుజం శస్త్రచికిత్సలో కనిష్టంగా చొచ్చుకెళ్లే కీహెూల్ విధానాలపై చర్చలు జరిగాయన్నారు. ఇవి రోగులకు మెరుగైన ఫలితాలను అందిస్తూ కొత్త ప్రమాణాలను సృష్టిస్తున్నాయని తెలిపారు. రోబోటిక్ శస్త్రచికిత్స దీర్ఘకాలిక ప్రభావంపై ఇంకా పరిశోధనలు జరుగుతున్నప్పటికీ, హిప్ రీప్లేస్‌మెంట్ సమయంలో కప్‌ను కచ్చితంగా అమర్చడం, తీవ్రమైన మోకాలి వక్రీభవనాలను నిర్వహించడం వంటి విషయంలో దాని ప్రయోజనాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని చెప్పారు. దేశీయంగా అభివృద్ధి చేసిన రోబోటిక్ పరిష్కారాలు ఖర్చులను గణనీయంగా తగ్గించగల సామర్థ్యం కలిగి ఉండటమే కాక, కచ్చితమైన చికిత్సను అందించగలవన్నారు. దీంతో అధునాతన చికిత్స ఎక్కువ మంది రోగులకు అందుబాటులోకి వస్తుందన్నారు. జాయింట్ రీప్లేస్‌మెంట్ శస్త్రచికిత్సల రంగాన్ని పూర్తిగా మార్చగలదన్నారు. గత తొమ్మిదేళ్లుగా ఆర్థోప్లాస్టీ ఆర్థోస్కోపీ సమ్మిట్ ఒక ప్రత్యేక విద్యా వేదికగా నిలిచిందన్నారు. ఆర్థోప్లాస్టీ, ఆర్థోస్కోపీ, కార్టిలేజ్ రిపేర్ వంటి రంగాల్లోని తాజా పురోగతులను నిపుణులు రూపొందించిన శస్త్రచికిత్స వీడియోల ద్వారా ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు.

# ఉచిత వైద్య శిబిరాలతో పేదలకు ఎంతో మేలు..

**సికింద్రాబాద్ సెప్టెంబర్ 14 (ప్రజా జ్యోతి)** ఉచిత వైద్య శిభిరాలతో పేద ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని వారు వాటిని సద్వినియోగం చేసుకోవాలని సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ కోరారు.ఆదివారం బన్సీలాల్ పేట డివిజన్ మేకలమండిలోని ప్రభుత్వ పాఠశాలలో బద్రి విశాల్ పన్నాలాల్ పిట్టి,అగర్వాల్ సేవాదల్ సంస్థల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా హెల్త్ క్యాంప్ ను ఎమ్మెల్యే ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు ప్రస్తుత పరిస్థితుల్లో వైద్యం ఎంతో ఖరీదైన వైద్యముగా మారిందని అన్నారు.స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించే వైద్య శిభిరాలలో వివిధ రకాల విభాగాలలో నిపుణులైన వైద్యులు పరీక్షలు నిర్వహించి అవసరమైన మందులు ఉచితంగా ఇవ్వడంతో పాటు తగిన సూచనలు ఇస్తారని పేర్కొన్నారు.ఎంతో ఖరీదైన వైద్య పరీక్షలు కూడా ఉచితంగా చేస్తున్నారని తెలిపారు.పేద ప్రజలను దృష్టిలో ఉంచుకొని హెల్త్ క్యాంప్ ను ఏర్పాటు చేసిన నిర్వాహకులను అభినందించారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ కుర్మ హేమలత,నిర్వాహకులు శరత్ పిట్టి,దీపక్ గుప్తా,ప్రదీప్ అగర్వాల్,సుధీర్ గుప్తా,నిఖిల్,బి ఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు వెంకటేషన్ రాజు,లక్ష్మీపతి,ఏసూరి మహేష్,మహేందర్ గౌడ్,కుమార్ యాదవ్, అంబులెన్స్ సురేష్,శ్రీనివాస్ యాదవ్,అబ్బాస్,రాజేందర్ తదితరులు ఉన్నారు.



# ఇంజనీరింగ్ విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ఎర్రవెల్లి జగన్ ఎంతో కృషి చేశారు

**- తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో సైతం అలుపెరుగని పోరాటం చేశారు**
**- కరోనా కష్టకాలంలో దాతల సహాయంతో ఎంతోమందికి నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు**
**- ఎరవెల్లి జగన్ ని వరించిన శ్రీ మోక్షగుండం విశ్వశేరయ్య ఎక్సెలెన్స్ అవార్డ్ 2025**



**కూకట్ పల్లి, సెప్టెంబర్ 14 (ప్రజా జ్యోతి) :**జాతీయ ఇంజనీరింగ్ దినోత్సవం సందర్భంగా, సివిల్ ఇంజనీరింగ్ విభాగంలో సేవలు అందిస్తున్న ప్రముఖ జే ఎన్ టి యు హెచ్ విద్యార్థినేత ఎరవెల్లి జగన్ కు ప్రతిష్టాత్మక శ్రీ మోక్షగుండం విశ్వేశ్వరయ్య ఎక్సెలెన్స్ అవార్డ్ -2025 ను ప్రధానం చేశారు. ఆదివారం ఆక్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో హైటెక్స్ ఎగ్జిబిషన్ గ్రౌండ్ హైదరాబాద్ లో నిర్వహించిన ఇంజనీరింగ్ డే దినోత్సవ వేడుకల్లో ఎరవెల్లి జగన్ కు - భారతరత్న, మొట్ట మొదటి భారతదేశం ఇంజనీర్ - శ్రీ మోక్షగుండం విశ్వేశ్వరయ్య ఎక్సెలెన్స్ అవార్డ్-2025 ను అందజేశారు. ఈ సందర్భంగా ఆక్ట్ ఫౌండేషన్ ఛైర్మెన్ మూర్తి మాట్లాడుతూ గత దశాబ్ద కాలంగా ఇంజనీరింగ్ విద్యార్థి నేతగా ఎరవెల్లి జగన్ డిప్లొమా స్టూడెంట్ ఫెడరేషన్, స్టూడెంట్ జేఏసీ ను స్థాపించి, డిప్లొమా, పాలిటెక్నిక్, ఇంజనీరింగ్ విద్యార్థుల సమస్యల పరిష్కారం కోసం ఎంతో కృషి చేశారని కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో సైతం అలుపెరుగని పోరాటం చేశారని, కరోనా కష్ట కాలంలో దాతల సహాయంతో ఎంతోమందికి నిత్యావసర సరుకులు అందజేశారని అన్నారు. 2016- 17 సంవత్సరంలో పూణే లో జరిగిన ఇండియన్ స్టూడెంట్ పార్లమెంట్ సదస్సుకు తెలంగాణ రాష్ట్ర విద్యార్థి ప్రతినిధిగా హాజరై విద్యార్థుల సమస్యల పట్ల జాతీయ స్థాయిలో మాట్లాడినట్టు తెలిపారు. వీరి సేవలను గుర్తించిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డా. బిఆర్ అంబేద్కర్ స్మారక ప్రతిభ పురస్కార్ అవార్డ్ ను అందించిందని, హెచ్ఎంటీవీ సైతం విద్యార్థి నేతగా గుర్తించి ఇచ్చిన అవార్డ్, ట్రూ టీచర్స్ కోయలేషన్ రాష్ట్ర ఉత్తమ విద్యార్థి నాయకునిగా అందించిన అవార్డులను గుర్తు చేశారు. నిరంతరం విద్యార్థి నేతగా కళాశాలల్లో, విద్యా వ్యవస్థలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్న ఎరవెల్లి జగన్ అవార్డులకే వన్నె తీసుకొస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భారతదేశం లెఫ్టినెంట్ కల్నల్ డా. కమలాకర్, మిసెస్ ఇండియా డా.శోభా, రామ్ దేవరావ్ హాస్పిటల్స్ సిఈవో డా. యోబు తదితరులు పాల్గొన్నారు.

# మద్యం మత్తులో హాస్టల్‌లోకి చొరబడి తలుపులు పగలగొట్టి, అద్దాలను ధ్వంసం చేసి విద్యార్థులపై దాడి

**- తీవ్ర ఆందోళనతో భయభ్రాంతులకు గురైన విద్యార్థులు**
**- కేపీహెచ్‌బీ హాస్టల్‌పై బీఆర్ఎస్ ఆకతాయిల దాడిని ఖండించిన కాంగ్రెస్ యువ నాయకుడు శివ చౌదరి**

**కూకట్ పల్లి, సెప్టెంబర్ 14 (ప్రజా జ్యోతి) :**కూకట్ పల్లి కేపీహెచ్‌బీ కాలనీ రోడ్ నంబర్ 3లోని ఓ హాస్టల్‌పై శనివారం అర్ధరాత్రి బీఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగానికి చెందిన ఆకతాయిలు దాడి చేసిన ఘటన తీవ్ర ఆందోళనకు గురిచేసింది. ఈ దాడిని కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు శివ చౌదరి ఘాటుగా ఖండించారు. బాలాజీనగర్ డివిజన్ బీఆర్ఎస్‌వీ అధ్యక్షుడు దుర్గాప్రసాద్ అలియాస్ అన్నవరం అండ్ గ్యాంగ్ మద్యం మత్తులో హాస్టల్‌లోకి చొరబడి తలుపులు పగలగొట్టి, అద్దాలను ధ్వంసం చేస్తూ విద్యార్థులపై దాడి చేశారు. ఈ దౌర్జన్యంతో విద్యార్థులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు .స్థానికుల ద్వారా ఈ సంఘటన ను తెలుసుకున్న శివ చౌదరి ఆదివారం హాస్టల్‌ను సందర్శించి బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చట్టాన్ని చేతిలోకి తీసుకొని హాస్టల్లోకి చొరబడి దాడులు చేయడం అనాగరికం అన్నారు. తలుపులు, అద్దాలను ధ్వంసం చేయడం విద్యార్థుల భద్రతకు ముప్పు అని ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటీవలి కాలంలో రాత్రివేళ బయటకు రావడానికి కూడా భయం వేస్తోందని, బైకులపై తిరుగుతూ



అమ్మాయిలపై అసభ్యకర ప్రవర్తన చేస్తున్నారని, మద్యం మత్తులో దౌర్జన్యంగా ప్రవర్తిస్తున్నారని స్థానికులు ఆయనకు తెలిపారు.జరిగిన సంఘటనలపై కార్పొరేటర్లపై ఆయన పలు ప్రశ్నలు వేశారు. బాలాజీనగర్, కేపీహెచ్‌బీ కార్పొరేటర్లు ఈ ఘటనలపై ఎందుకు స్పందించడం లేదు? తమ పరిధిలోనే విద్యార్థులు, యువతులపై దాడులు జరిగినా మౌనంగా ఎందుకు కూర్చున్నారు ? అని శివ చౌదరి ప్రశ్నించారు. అంతేకాకుండా దాడి విషయాలను టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ దృష్టికి తీసుకెళ్లనున్నట్లు శివ చౌదరి తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల భద్రత కోసం కృషి చేసే నాయకుడు బండి రమేష్ అని అన్నారు. ఇలాంటి ఆకతాయి దాడులను అసలు ఉపేక్షించరన్నారు. కాంగ్రెస్ ఎల్లప్పుడూ బాధితుల పక్షాన నిలుస్తుందని ఆయన స్పష్టం చేశారు. బీఆర్ఎస్ ఆకతాయిల దౌర్జన్యాన్ని కాంగ్రెస్ ఎప్పటికీ సహించదని, పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# డ్రగ్స్ తయారవుతున్న మేధా పాఠశాలను సీజ్ చేసిన అధికారులు..

**సికింద్రాబాద్ సెప్టెంబర్ 14 (ప్రజాజ్యోతి)** బోయినపల్లి పరిధిలోని మేధా పాఠశాలను బాలనగర్ విద్యా శాఖ అధికారులు ఆదివారం సీజ్ చేశారు.పాఠశాలకు ఎలాంటి అనుమతులు లేకపోవడంతో విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకున్నారు.శనివారం పాఠశాల గదుల్లో కోటి రూపాయల డ్రగ్స్ 20 లక్షల నగదును ఈగల్ టీమ్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు.కాగా విద్యాశాఖ నిర్ణయంతో పాఠశాల భవిష్యత్తుపై గందరగోళం ఏర్పడింది.విద్యా శాఖ చర్యలు పాఠశాలల నిర్వహణలో నిబంధనల అమలుకు ప్రాధాన్యత సంతరించుకుంది .శనివారం పాఠశాల తరగతి గదులలో డ్రగ్స్ తయారు చేస్తున్నట్లు గుర్తించిన ఈగల్ టీం అధికారులు పలువురిని అరెస్టు చేశారు.పాఠశాలలో పెద్ద ఎత్తున డ్రగ్స్ స్వాధీనం కావడంతో రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేకెత్తించిన విషయం అందరికి తెలిసిందే.దీంతో మేధా పాఠశాలను సీజ్ చేయాలని బాలానగర్ మండల విద్యాధికారి ఆదేశాలు జారీ చేయడంతో ఆదివారం సంబంధిత అధికారులు పాఠశాల వద్దకు చేరుకొని పాఠశాల గదులతో పాటు ప్రధాన ద్వారాన్ని సీజ్ చేశారు.ధనార్జనే ధ్యేయంగా డ్రగ్స్ తయారీ ముఠాకు పాఠశాలలో గదులు గుట్టుచప్పుడు కాకుండా అద్దెకి ఇచ్చిన భవన యజమానిపై కూడా కేసు నమోదు చేసేందుకు రంగం సిద్ధం చేసినట్లు అధికారులు తెలిపారు.






# ప్రశాంతంగా ఈద్ మిలాద్ ఉన్ నబీ వేడుకలు...



**సికింద్రాబాద్ సెప్టెంబర్ 14 (ప్రజా జ్యోతి)** జష్న్ ఎ ఈద్ మిలాద్ ఉన్ నబీ వేడుకలు ఖాదర్ ఝుండా ఇంతెజామియా కమిటీ ఆధ్వర్యంలో ఇతర సభ్యులతో కలిసి కంటోన్మెంట్ లోని న్యూ బోయిన్‌పల్లి పెన్షన్ లేన్‌లో ఆదివారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగాబోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్,ముస్లీం బోర్డు కమిటీ ఉపాధ్యక్షుడు అతావుల్లా షరీఫ్,బిఆర్ఎస్ నాయకులు గజ్జెల నగేష్,బేగంపేట్ ఎసిపి పి గోపాల కృష్ణమూర్తి లు హాజరయ్యారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు వారిని ఘనంగా సన్మానించారు. అనంతరం వారు కమిటీ సభ్యులతో కలిసి ప్రత్యేక ప్రార్ధనలు చేశారు.అదేవిదంగా న్యూ బోయినపల్లికి చెందిన శ్రీనివాస్ గౌడ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్‌లో చేసిన సేవలను గుర్తించి బెంగళూరుకు చెందిన భారత్ వర్చువల్ యూనివర్శిటీ స్పెషలైజేష న్ నుండి డాక్టరేట్ ను ప్రధానం చేసింది.ఈ సందర్భంగా బోయినపల్లి ప్లే గ్రౌండ్ లో కంటోన్మెంట్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్,సభ్యులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో సయ్యద్ సిరాజ్,సత్తార్ హుస్సేన్,ఎంఎ ఖదీర్,షకీబ్ షరీఫ్,అజాం షరీఫ్,సయ్యద్ అక్తర్,మహమ్మద్ అబ్దుల్ ఇసాక్,మహమ్మద్ ఫహద్,మహమ్మద్ అజార్‌మౌలా,సభ్యులు సాయిబాబా యాదవ్,కరణ్ సింగ్,యాదగిరి, సతీష్ ,సురేష్,హరి తదితరులు పాల్గొన్నారు.

# ఘట్ కేసర్ లో మిలాథ్ ఉన్ నబీ ర్యాలీ



**ఘట్ కేసర్, సెప్టెంబర్ 14 (ప్రజా జ్యోతి )** ఘట్ కేసర్ మున్సిపాలిటీ పరిధి లో మిలాన్ ఉన్ నబీ సందర్బంగా జామ మసీద్ కమిటీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ అనుభయ్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు, ఘట్ కేసర్ బి ఆర్ ఎస్ అధ్యక్షులు బండారు శ్రీనివాస్ మాజీ వైస్ చైర్మెన్ మాధవ రెడ్డి ముఖ్య అతిథి గా హాజరై మా ట్లాడారు, తెలంగాణా అంటేనే మతసామరస్యా నికి చిహ్నాం గా గంగా జమున తహసీబ్ గా ప్రతీక అన్నారు, ఈ సందర్భంగా మైనారిటీ సోదరులకు మీలాద్ ఈద్ ఉన్ నబి శుభాకాంక్షలు తెలిపారు, కార్యక్రమం లో జామ మజీద్ కమిటి ప్రధాన కార్యదర్శి కూతు బుద్దీన్, మాజీ కౌన్సిలర్ బండారు ఆంజనేయులు గౌడ్, ఎం, ఏ, ఖలీమ్, నభి శఖీల్ సద్దాం ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు,

# శాంతియుతంగా మిలాద్ ఉన్ నబీ వేడుకలు



**సికింద్రాబాద్ సెప్టెంబర్ 14 (ప్రజా జ్యోతి)** బోయినపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం మిలాద్ ఉన్ నబి పండుగ వేడుకలు ఆదివారం శాంతియుత వాతావరణంలో జరిగాయి.ఈ సందర్భంగా స్థానిక ముస్లిం సోదరులు పెద్దఎత్తున శాంతియుత ర్యాలీ నిర్వహించారు.అదేవిధంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ తలపెట్టిన భేటీ బచావో దీన్ పడావో అనే నినాదం చిన్నారుల మనసుల్లో దృఢంగా నాటుకున్న అంశం అందరిని ఆలోచింపజేసింది.ఈ ర్యాలీ సందర్భంగా పలువురు చిన్నారులు పేటి బచావో దీన్ పడావో అనే నినాదంతో కూడిన ప్లకార్డులను ఫ్లెక్సీలను చేత పట్టుకొని అందరిని ఆలోచింపజేసే విధంగా ర్యాలీలో పాల్గొన్నారు.ఈ వేడుకలలో మల్కాజ్ గిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్,కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్,జక్కుల మహేశ్వర్ రెడ్డి,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు భానుక మల్లికార్జున్ లు ప్రత్యేక ప్రార్ధనలు చేశారు.ఈ కార్యక్రమంలో పెద్దఎత్తున ముస్లిం సోదరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎలాంటి ఎవాంఛనీయ సంఘటనలు జరగకుండా బేగంపేట్ ఎసిపి గోపాలకృష్ణ మూర్తి బోయినపల్లి సిఐ తిరుపతి రాజు,ఎస్ఐలు శివశంకర్,గణేష్ గౌడ్,నందిత సిబ్బంది భారీ బందోబస్తు నిర్వహించారు.

# జాతీయ వడ్డెర సంఘం రాష్ట్ర కార్యదర్శిగా వడ్డే రామచంద్రయ్య



**చేవెళ్ల సెప్టెంబర్ 14(ప్రజా జ్యోతి):** జాతీయ వడ్డెర సంఘం రాష్ట్ర కార్యదర్శిగా వడ్డే రామచంద్రయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అత్తాపూర్ లోని జాతీయ వడ్డెర సంఘం భవనంలో శనివారం రాష్ట్ర జిల్లా మండల కమిటీల ఎన్నికను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి జాతీయ వడ్డెర సంఘం అధ్యక్షులు పిట్ల శ్రీధర్ గౌరవాధ్యక్షులు రూపాని లోకనాథం రాష్ట్ర అధ్యక్షులు వల్లెపు శివకుమార్ పాల్గొన్నారు. సందర్భంగా చేవెళ్ల మండలం కందవాడ గ్రామానికి చెందిన వడ్డే రామచంద్రయ్యను రాష్ట్ర కార్యదర్శిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నా ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. వడ్డెర లు అన్ని రంగాల్లో విద్య ఉపాధి వ్యాపారం సామాజిక సేవ సాంకేతిక నాయకత్వం అభివృద్ధి చెందిన కృషి చేస్తానన్నాడు. సంఘం బలోపేతం చేస్తూ యువతకు దిశ నిర్దేశం చేసి సంఘానికి మరింత గౌరవం తీసుకువస్తానని తెలిపారు.

# మేడ్చల్ పట్టణంలో ఘనంగా మీలాదున్ నబీ ర్యాలీ



**మేడ్చల్, సెప్టెంబర్ 14 (ప్రజా జ్యోతి):** ఇస్లాం మత వ్యవస్తాపాకుడైన మొహమ్మద్ ప్రవక్త పుట్టినరోజైన మీలాదున్ నబీ ముస్లిం సోదరులకు అతీతమైన నెల అని మేడ్చల్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు లాయక్ అలీ అన్నారు. మేడ్చల్ జిల్లా ముస్లిం ప్రజలందరికి మీలాదున్ నబీ పండుగ శుభాకాంక్షలు తెలియజేసి మేడ్చల్ పట్టణంలో శాంతియుతంగా ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీని మేడ్చల్ జామ మసీదు నుండి ప్రారంభించి పట్టణ పరిధిలోని వీకర్ సెక్షన్ కాలానీలో ముగించారు. ఈ సందర్భంగా లాయక్ అలీ మాట్లాడుతూ మొహమ్మద్ ప్రవక్త బోధించిన శాంతి, దయ, ఐక్యత విలువలను ప్రతిఒక్కరు స్మరించి ముందుకు వెళ్లాలని తెలిపారు. కులాలను చూడకుండా ప్రతిఒక్కరికి సహాయక చర్యల్లో పాల్గొనాలని ముస్లిం ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ ఐనాయత్ అలీ, యండి రఫీక్, యండి ఆరిఫ్, ఇమామ్ మునీర్, మేడ్చల్ మాజీ కోఅప్షన్ మెంబర్ మహబూబ్ అలీ, యండి ఆబేద్, భారీ, జహంగీర్, షకీల్, ఫెరోజ్, ఫయాజ్ తో పాటు ఇతర ముస్లిం సోదరులు పాల్గొన్నారు

# శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో మెగావైద్య శిబిరం



**చేవెళ్ల సెప్టెంబర్ 14(ప్రజా జ్యోతి):** భగవాన్ శ్రీ సత్యసాయి బాబా 100వ జయంతి సందర్భంగా రంగారెడ్డి జిల్లా, చేవెళ్ల సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఆదివారం చేవెళ్ల, పామెన, బస్తిపూర్, ఖానాపూర్, కౌకుంట్ల, రామన్నగూడ, తంగడపల్లి, రావులపల్లి కలాన్, మల్లారెడ్డిగూడ గ్రామాల్లో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈవైద్య శిబిరంలో 12 ఆసుపత్రుల నుంచి 64మంది వైద్యులు పాల్గొని వివిధ రోగాలకు సంబంధించి 3958 మంది రోగులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ వైద్య శిబిరంలో డీసీఎంఎస్ మాజీ చైర్మెన్ పట్లోళ్ల కృష్ణారెడ్డి, చేవెళ్ల సహకార సంఘం చైర్మెన్ దేవర వెంకట్రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బండారి ఆగిరెడ్డి, మండల మాజీ యూత్ అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్ పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... సత్యసాయిబాబా 100వ జయంతి సందర్భంగా సేవా సమితి సభ్యులు నిర్వహిస్తున్న వైద్యశిబి రాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అన్ని రోగాలకు సంబంధించి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి, చేవెళ్ల సత్యసాయి సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజలకు నమ్మకంలా వ్యాపారం చేయాలి- ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

## శంషాబాద్ మున్సిపాలిటీ పెద్ద గోల్కొండలో ఏవిఆర్ పెట్రోల్ పంపును ప్రారంభించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 14 (ప్రజా జ్యోతి)** ప్రజలకు నమ్మకంలా వ్యాపారం చేయాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పేర్కొన్నారు.రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని పెద్ద గోల్కొండ గ్రామంలో సైదాబాద్ కు చెందిన కుమార్ చారి ఏర్పాటు చేసిన ఏబీఆర్ హెచ్పి పెట్రోల్ పంపును ఆదివారం నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీకాంత్ గౌడ్ ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రారంభించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ శంషాబాద్ మున్సిపాలిటీ మండలం హైదరాబాద్ కు, ఉండడం శంషాబా ద్ విమానాశ్రయం ప్రాంతం కావడంతో వేగంగా అభివృద్ధి చెందుతుంద న్నారు. దీనిలో భాగంగా ప్రజలకు మౌలిక వసతులు ఎంతో అవసరం అన్నారు. పెద్ద గోల్కొండ ప్రాంతంలో పెట్రోల్ పంపు లేకపోవడం వల్ల స్థానికులు ఎంతో ఇబ్బందులు పడ్డారని పెట్రోల్ డీజిల్ కావాలంటే శంషాబాద్ కు వెళ్లి వచ్చే వారన్నారు ఇప్పుడు వారికి సౌకర్యంగా నూతన పెట్రోల్ పంపును ఏర్పాటుచేసిన ఏవిఆర్ గ్రూప్ సభ్యులకు ధన్యవాదాలు తెలుపుతున్నాను అన్నారు. ఏ వ్యాపారమైన ప్రజలకు నమ్మకం కలిగితే ఆ వ్యాపారం ఎంతో అభివృద్ధి చెందుతుంది అన్నారు. ప్రజలకు నమ్మకం కలిగేలా వ్యాపారం చేసి మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ సిఐ నరేందర్ రెడ్డి, ఎస్సై భాస్కర్, పిఎసిఎస్ చైర్మన్ దవణాకర్ గౌడ్, నార్సింగి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్, నాయకులు గణేష్ గుప్త, మహేందర్ రెడ్డి, నీరటి రాజు ముదిరాజ్, శ్రీనివాస్ గౌడ్, మహేందర్ ముదిరాజ్, సరికొండ వెంకటేష్, సతీష్ యాదవ్, జగన్ గౌడ్, కోటేశ్వర్ గౌడ్,ఆనంద్, రామ్ నాథ్, గుడాల కృష్ణ గౌడ్, ప్రభాకర్ యాదవ్, నీళ్ల శ్రీధర్ గౌడ్, విట్టల్నాథ్ గౌడ్,రవి, వెంకటేష్ గౌడ్, జుర్కి రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రతి ఒక్కరు ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలి

**-విఆర్ 4 సహయోగ్ చారిటబుల్ మేనేజింగ్ టెస్టింగ్ అందె లక్ష్మణ్ రావు**

**- మణికొండ ప్రభుత్వ పాఠశాలలో విఆర్ 4 సహయోగ్ చారిటబుల్ ట్రస్టు సేవా సంస్థ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం**

**- 700 మందికి వైద్య పరీక్షలు, మందులు పంపిణీ**



**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 14 (ప్రజా జ్యోతి)** ప్రతి ఒక్కరు ఆరోగ్యంపై శ్రద్ధ తీసుకోవాలని విఆర్ 4 సహయోగ్ చారిటబుల్ మేనేజింగ్ టెస్టింగ్ అందె లక్ష్మణ్ రావు సూచించారు.విఆర్ 4 సహయోగ్ చారిటబుల్ ట్రస్టు సేవా సంస్థ ఆధ్వర్యంలో శ్రీధర్ క్లినిక్ సమన్వయంతో రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం మణికొండ లోని జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ఆదివారం ఈ.ఎన్.టీ డాక్టర్ జి.వీ.ఎస్ రావు, జనరల్ ఫిజిషియన్ డాక్టర్ శ్రీనివాస్ ఆదిత్య, ఎముకల డాక్టర్ శశీవర్ధన్, పంటి డాక్టర్ బి.శ్రీకాంత్, స్త్రీ వైద్య నిపుణురాలు డాక్టర్ సునీత, సైక్రియాట్రిస్ట్ వినీల అన్నే, ఆక్యుపంక్చర్ డాక్టర్ మనోహర్‌ల పర్యవేక్షణలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సామాజిక సేవా కార్యక్రమానికి ప్రభావతి,శివరామకృష్ణ సంపూర్ణ మద్దతు తెలిపి అభినందించారు. ఈ ఉచిత వైద్య శిబిరానికి దాదాపు 700 మంది వచ్చారు వీరికి డాక్టర్ ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, సలహాలు,సూచనలు ఇచ్చారు. మేనేజింగ్ ట్రస్టీ అందె లక్ష్మణ్ రావు ద్వారా ఏర్పాటు చేసిన ఉచిత మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు దిలీప్ కక్కడ్, తబ్రేజ్ హుస్సేన్, హరి హరనాథ్ రెడ్డి, తమ్మిశెట్టి రాజశేఖర్, మోహన్ కుమార్, సంగం శ్రీకాంత్, డాక్టర్లు వెంకట్ రెడ్డి,జాఫర్, స్థానిక నాయకులు కస్తూరి నరేందర్, రామకృష్ణ రెడ్డి, సంగం కిరణ్, పురుషోత్తం, సీతారాం దాస్, జితేందర్, గంగాధర్ శాస్త్రి, శ్రవణ్, కాంతారావు, విజయ లక్ష్మి, రాంబాబు, యాలల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



# హనీ ట్రాప్ లో మాజీ ఏఎంసి చైర్మన్

**- ఆనారోగ్యం పేరుతో ఆశ్రమంలో చేరి 2.5 కోట్ల డిమాండ్ చేసిన ముఠా**

**చేవెళ్ల సెప్టెంబర్ 14(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మాజీ ఏఎంసీ చైర్మన్ మిట్ట వెంకట రంగారెడ్డి ఇద్దరు మహిళాలు హనీ ట్రాప్ లో పడేశారు. చేవెళ్ల మున్సిపల్ దామరగిద్ద వార్డ్ కు చెందిన మిట్ట రంగారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పదవికాలం ముగిశాక సొంత గ్రామంలో రంగారెడ్డి యోగా ఆశ్రమాన్ని ప్రారంభించాడు. అనారోగ్య సమస్యల పేరుతో యోగాశ్రమంలో చేరిన ఇద్దరు మహిళలు మొదట వెంకట రంగారెడ్డి తో సన్నిహితంగా మూవ్ అయ్యారు. కొంతకాలం తర్వాత ఆయనతో కలిసి ఉన్న ఫోటోలు చూయించి వేధింపులు మొదలుపెట్టారు. భరించ లేక ఆ ఇద్దరి మహిళలకు 50 లక్షలు చెక్ ఇచ్చాడు. డబ్బుపై ఆశలు పెరిగిన ఆ ముఠా రంగారెడ్డికి పెద్ద మొత్తంలో డబ్బు ఉందన్న విషయం తెలుసుకున్నారు. ఆ మహిళలు అంతటితో కాకుండా మరో ముగ్గురు అమర్, మౌలాలి, రాజేష్, అనే వ్యక్తులు మొత్తం ఐదుగురు మరో 2కోట్లు డిమాండ్ చేశారు. ఏం చేయాలో అర్థం కాక బాధితుడు గోల్కొండ పోలీసులను ఆశ్రయిం చాడు. ఆదివారం 2 కోట్లు ఇస్తానని అమర్ అండ్ గ్యాంగ్ ను పిలిచాడు. డబ్బు కోసం గోల్కొండకు వచ్చిన గ్యాంగును గోల్కొండ పోలీసులు అరెస్ట్ చేసి నిందితుల నుంచి చెక్కులు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకుని కేసు దర్యాప్తు చేస్తున్నారు.



# ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించుకోవాలి

**- పార్టీ కార్యక్రమాలపై ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలి**

**- రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇన్చార్జి, కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి**

**కాటేదాన్ లోని బిజెపి పార్టీ కార్యాలయంలో మైలార్దేవుపల్లి డివిజన్ కార్యశాల**

**పాల్గొన్న రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇన్చార్జి, కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి**




**రాజేంద్రనగర్, సెప్టెంబర్ 14 (ప్రజా జ్యోతి)** ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించుకోవాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి ఇన్చార్జి,మైలార్దేవుపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు .ఆదివారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్దేవుపల్లి డివిజన్ కాటేదాన్ బిజెపి పార్టీ కార్యాలయంలో డివిజన్ ప్రెసిడెం ట్ పాండు యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన డివిజన్ కార్యశాల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్, డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి హాజరై దశలవారీగా డివిజన్లో నిర్వహించవలసిన పలు కార్యక్రమాలపై పార్టీ నాయకులతో చర్చించారు. అదేవిధంగా సంబంధించిన కార్యక్రమాలకు బాధ్యతలు ప్రకటిస్తూ తగిన సూచనలు సలహాలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ పుట్టినరోజు,విశ్వకర్మ జయంతి, తెలంగాణ విమోచన దినోత్సవం సంబంధించిన ఏర్పాట్లపై పార్టీ నాయకులతో కలిసి సుదీర్ఘ ంగా చర్చించడం జరిగిందన్నారు. సెప్టెంబర్ 17 వ రక్తదాన శిబిరం, జాతీయ జెండా ఆవిష్కరణ, ప్రథమ ఇంజనీర్ విశ్వకర్మ ను స్మరించుకోవడం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. దీంతో పాటు సెప్టెంబర్ 18 స్వచ్ఛ భారత్ కార్యక్రమం, సెప్టెంబర్ 23 బస్తి పర్యటన, సెప్టెంబర్ 25 ప్రతి బూత్ లో మొక్కలు నాటే కార్యక్రమం, అక్టోబర్ 2 న మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి స్మరించుకోవడం, సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు మైలార్దేవుపల్లి డివిజన్ లో బీజేపీ పార్టీ నాయకులతో కార్యకర్తలతో కలిసి ఈ వేడుకలు నిర్వహించడం జరుగుతుందన్నారు. సెప్టెంబర్ 17 న బీజేపీ ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమలు నిర్వహించడం జరుగుతుందన్నారు. పార్టీ కార్యక్రమాలు పై తమ తమ కార్యక్రమాలపై వివరించి ప్రతి ఒకరికి కార్యక్రమ బాధ్యతలు అప్పగించడం జరిగిందన్నారు. అందరూ తమకు పార్టీ అప్పగించిన కార్యక్రమాలను పూర్తి స్థాయిలో విజయవంతంగా పూర్తి చేసేందుకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి కన్వీనర్ మల్లేష్ యాదవ్,నాయకులు రావుల భాస్కర్, అడికె మహేందర్, నవారు మురళీధర్ రెడ్డి, సంతు గౌడ్, తలారి చిన్నా, మధుసూదన్ రెడ్డి, బబ్లూ, ఎన్ను శంకర్ రెడ్డి, ప్రభుదాస్, రఘునాథ్, షకీల్, రామ రావు, శేఖర్, యాదగిరి, బాబు రావు, మధుసూదన్ రవి, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# నిజాయితీ రాజకీయాలు రైతులతోనే



**నిజాయితీ రాజకీయాలు రైతులతోనే**

**25 మంది రైతులకు ఆత్మీయ సత్కారం**

**యూత్ ఫర్ యాంటీ కరప్షన్ ఆధ్వర్యంలో నిర్వహణ**

**హాజరైనా సిబిఐ మాజీ జెడి లక్ష్మినారాయణ, ఆర్పీ పట్నాయక్, బక్కని నర్సింహులు**

హైదరాబాద్ రైతును బ్రతికించాలి.. రైతును కాపాడాలి.. రైతుకు అండగా ఉండాలనే నినాదంతో యూత్ ఫర్ యాంటీ కరప్షన్ సంస్థ చేస్తున్న వినూత్న కార్యక్రమాలలో భాగంగా సెప్టెంబర్ 14 అదివారం అన్నదాతకు ఆత్మీయ సత్కారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యూత్ ఫర్ యాంటీ కరప్షన్ ఫౌండర్ రాజేంద్ర పల్నాటి అధ్యక్షత వహించగా సిబిఐ మాజీ జెడి లక్ష్మినారాయణ, మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు, సంగీత దర్శకులు ఆర్పీ పట్నాయక్, మాజీ అగ్రికల్చర్ ఆఫీసర్ అశోక్ కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

**సిబిఐ మాజీ జేడి లక్ష్మినారాయణ మాట్లాడుతూ**

రైతులు సంఘటితం అవ్వాలి. రాజకీయాలు గ్రామాల్లోకి వెళ్లాయి. ఒకప్పుడు గ్రామాల్లో పంటలు, వ్యవసాయం గురించి మాట్లాడేవారు. కాని ఇప్పుడు నలుగురు కలిస్తే రాజకీయం గురించి మాట్లాడుతున్నారు. గ్రామాల్లో పంట పండించిన వారు వారే ఒక కంపెనీ పెట్టి డైరెక్ట్ అమ్మాలి. మీరంతా రాజకీయాలు మార్చాలి. నిజాయితీ రాజకీయాలకు రైతులే పునాది వేయాలి. ప్రభుత్వం రైతు విలువ పెంచాలి. స్వతంత్ర్యం దినోత్సవం రైతులచే జెండా ఎగరవేయాలి. టోల్ గేట్ దగ్గర రైతులకు ఉచితం అని పెట్టాలి. ప్రపంచంలో ఎన్ని టెక్నాలజీలు వచ్చినా రైతు లేనిదే మనం తినలేం. డ్వాక్రా గ్రూపులతో రసాయనాలు, కషాయాలు చేపించాలి.

**బక్కని నర్సింహులు. మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ**

రైతు గురించి అందరూ గొప్పలే వారు కాని, వారి ఉన్నతి కోసం పాటుపడేవారు కరువయ్యారని అన్నారు. కుంటలు, చెరువులు కబ్జా కాకుండా ప్రతి ఒక్కరూ కాపాడాలన్నారు. మనం తినే ఆహారం కల్తీకాకుండా ఉండాలంటే రైతులకు, ప్రోత్సాహం అందించాలన్నారు.

**ఆర్పీ పట్నాయక్ మాట్లాడుతూ**

రైతు లేకపోతే సమాజం లేదు. మీరు కష్టపడితే మేము తింటున్నాం. భూమాతకు సేవ చేస్తున్న మీ అందరికి ఎప్పటికి రుణపడి ఉంటాం. ఈ కార్యక్రమంలో రెండు తెలుగు రాష్ట్రాలలో 25మంది రైతులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో డా. స్రవంతి, పబ్బ శరణ్య, కొమటి రమేశ్ బాబు, కొన్నె దేవేందర్, బత్తిని రాజేశ్, గీతానంద్, రాగి స్వప్న, గంగాధర్, నాగేంద్ర, వంశీకృష్ణ, రాజేశ్ పాల్గొన్నారు



# మద్యం సేవించి వాహనాలు నడపొద్దు

**సిఐ నందీశ్వర్ రెడ్డి, ట్రాఫిక్ సిఐ నరసింహారెడ్డి**

**బస్టాండ్ వద్ద విస్తృతంగా పోలీసుల తనిఖీలు**

**ఒకరి అజాగ్రత్త ఎన్నో కుటుంబాలకు తీరని విషాదం**

**డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో 7 కేసులు నమోదు**



**యాచారం, సెప్టెంబర్ 14 (ప్రజాజ్యోతి):** మద్యం సేవించి వాహనాలు నడపడం వల్లే ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని రోడ్డు ప్రమాదాల నియంత్రణ కోసమే విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు సిఐ నందీశ్వర్ రెడ్డి, ఇబ్రహీంపట్నం ట్రాఫిక్ సిఐ నరసింహారెడ్డి చెప్పారు. ఆదివారం మండల కేంద్రంలోని బస్ స్టాండ్ వద్ద మాల్ నుంచి నగరానికి వెళ్లే వాహనాల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో 7 కేసులు నమోదయ్యాయని అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసు శాఖ కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నప్పటికీ ఎక్కువ డ్రంక్ అండ్ డ్రైవ్ వల్లే రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు.మద్యం సేవించి డ్రైవింగ్ చేయడంతో ఒకరి అజాగ్రత్త వల్ల ఎన్నో కుటుంబాల్లో తీరని విషాదాన్ని నింపుతుందని అన్నారు. మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారిపట్ల కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు. మద్యం సేవించి ఇబ్బందులు పడుతూ ఇతర వాహనాలకు ఇబ్బందులుకలిగించొద్దని అన్నారు. ప్రధానంగా త్రిబుల్ రైడింగ్, రాంగ్ సైడ్ డ్రైవింగ్, ఓవర్ స్పీడ్, డ్రంక్ అండ్ డ్రైవ్ తో తరచూ ప్రమాదాలు ఎక్కువగా సంభవిస్తున్నాయన్నారు. వాహనాలకు కచ్చితంగా నెంబర్ ప్లేట్లు అవసరమైన డాక్యుమెంట్లు అన్నీ ఉండాలని సూచించారు. వాహనాలు తనిఖీ చేసి నంబర్ ప్లేట్లు, డాక్యుమెంట్లు, హెల్మెట్లు లేని వారికి కౌన్సిలింగ్ చేశారు. తనిఖీల్లో పలువురు పోలీసులు పాల్గొన్నారు.

యాదయ్య కుటుంబానికి 5 లక్షల రూపాయల ఆర్థిక సాయం చేసిన

## బిజెపి కిసాన్ మోర్చా జాతీయ నాయకులు బస్వా పాపయ్య గౌడ్

**- జిల్లా మాజీ అధ్యక్షులు బొక్క నర్సింహా రెడ్డి**

**- రాష్ట్ర నాయకులు కడారి జంగయ్య యాదవ్**



**మహేశ్వరం, సెప్టెంబర్ 14,(ప్రజా జ్యోతి)** మహేశ్వరం మండలంలో భారతీయ జనతా పార్టీకి 30 సంవత్సరాలుగా క్రమశిక్షణ కలిగిన కార్యకర్తగా సేవలందించి కొన్ని రోజుల క్రితం అకాల మరణం చెందిన అక్కిర యాదయ్య దశదినకర్మ కార్యక్రమంలో మండల పార్టీ తరఫున 500000/- ఐదు లక్షల ఆర్థిక సాయంగా వారి కుటుంబ సభ్యులకు చెక్కును అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా జాతీయ నాయకులు బస్వా పాపయ్య గౌడ్,జిల్లా మాజీ అధ్యక్షులు బొక్క నర్సింహా రెడ్డి, రాష్ట్ర నాయకులు కడారి జంగయ్య యాదవ్ ,మండల అధ్యక్షులు టీ. యదేశ్ , జిల్లా కార్యదర్శి అయిల్లా యాదయ్య, కిసాన్ మోర్చా రాష్ట్ర నాయకులు కాసాని వెంకటేష్ గౌడ్ , న్యాయవాది అశోక్ ,తుమ్మలూరు మాజీ ఎంపీటీసీ మద్ది రామ్ రెడ్డి, రామచంద్ర రెడ్డి,మండల ప్రజా ప్రతినిధులు శ్రీ రాములు యాదవ్ , బి. శంకర్ కాసుల సురేష్, శ్రీనివాస్,, బీజేవైఎం నాయకులు బి. రఘు గౌడ్ ఆకుల ప్రకాష్ ఎం. శివ కుమార్, ఎర్ర పాండు మరియు తదితరులు పాల్గొన్నారు.

# అద్దె భవనంలో సబ్ రిజిస్టర్ కార్యాలయం

**- మండల పరిషత్ కార్యాలయానికి సబ్ రిజిస్టర్ కార్యాలయంను మార్చాలి**

**-మాజీ ఎంపీపీ పల్లె సీతారాములు గౌడ్**



**శామీర్ పేట్, సెప్టెంబర్ 14,(ప్రజాజ్యోతి)**శామీర్పేట అద్దె భవనంలో సబ్ రిజిస్టార్ కార్యాలయాన్ని ఎన్ని రోజులు నడిపిస్తారని, ప్రభుత్వంపై అద్దె భారం పడకుండా ఖాళీగా ఉన్న మండల పరిషత్ కార్యాలయంలోని భవనంలోకి %ఖఎ%రిజిస్టార్ కార్యాలయాన్ని మార్చాలని శామీర్పేట మండల మాజి ఎంపిపి పల్లె సీతారాములు గౌడ్ అన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. శామీర్పేటలో 1996 నుంచి అద్దె భవనంలో సబ్ రిజిస్టర్ కార్యాలయం అరకొర వసతులతో నడుస్తుండడం తో వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు వడుతున్నార ని చెప్పారు. నూతనంగా శామీర్పేట రెవెన్యూ పరిధిలోని ప్రభుత్వ స్థలంలో కొందరు దాతల సహకారంతో భవనాన్ని సబ్ రిజిస్టార్ కోసం నిర్మాంచారని, ప్రభుత్వ స్థలంలో ప్రైవేట్ వ్యక్తులచే భవనం ఎలా నిర్మాణం చేపడుతారని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వ అధికారుల భాగస్వామ్యం లేకుండా భవనం నిర్మాణం చేపట్టడంతో అంతర్యమేమిటని ఎవరి స్వలాభం కొరకు నిర్మాణం చేపట్టారని ఆయన ధ్వజమెత్తారు. శామీర్ పేట మండల పరిషత్ కార్యాలయానికి సబ్ రిజిస్టార్ కార్యాలయంను మార్చాలని అక్కడ అన్ని విదాలుగా వసతులు ఉన్నాయని పార్కింగ్, మడిగలు, వసతి ఉందని చెప్పారు. ప్రభుత్వ ఉన్నతాది కారులు స్పందించి సబ్ రిజిస్టార్ మండల పరిషత్ కు మార్చాలని ఆయన మీడియాతో కోరారు.

# చల్ల నరసింహారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు వెల్లువ

**శుభాకాంక్షలు తెలిపిన మండల కాంగ్రెస్ నాయకులు**

**కాంగ్రెస్ నాయకుల నడుమ అట్టహాసంగా వేడుకలు**

**యాచారం, సెప్టెంబర్ 14 (ప్రజాజ్యోతి):** జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, టియుఎఫ్ఐడిసి చైర్మన్ చల్లా నర్సింహ్మా రెడ్డి జన్మదినం సందర్భంగా ఆదివారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల నడుమ అట్టహాసంగా జన్మదిన శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. కర్మాన్ ఘాట్ లోని చంద్రా గార్డెన్ లో ఏర్పాటు చేసిన పుట్టినరోజు వేడుకల్లో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు చల్ల నరసింహారెడ్డిని కలిసి పుష్పగుచ్చం అందజేసి సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. నరసింహారెడ్డి భగవంతుని కృపతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఆయన నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం కావాలని కోరారు. పార్టీలో ఆయన మరెన్నో విస్తృత పదవుల్ని అధిరోహించాలని ఆకాంక్షించారు. మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, ఎఎంసి డైరెక్టర్, డీసీసీ ఉపాధ్యాక్షుడు గులాం అక్బర్, డీసీసీ అధికార ప్రతినిధి వరికుప్పల సుధాకర్, మాజీ ఎంపీటీసీలు మస్కు ఈశ్వర్, లక్ష్మీపతి గౌడ్, గడలా మల్లేష్, మోటే శ్రీశైలం , కిసాన్ సెల్ మండల్ ప్రెసిడెంట్ లిక్కి పాండు రంగారెడ్డి, నాయకులు చీర శేఖర్, గౌరారం వెంకట్ రెడ్డి, యూత్ నాయకులూ గౌరిగే హరికిషన్ , పాశం జయప్రకాశ్ తదితరులు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

### చల్లా నరసింహారెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మంఖల్ 8 వార్డ్ అధ్యక్షుడు తొండిపల్లి గిరి



**మహేశ్వరం, సెప్టెంబర్ 14,(ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు టియూఎఫ్ఐడిసి చైర్మన్ చల్లా నర్సింహారెడ్డి జన్మదిన సందర్భంగా చల్ల నరసింహారెడ్డికి మంఖల్ 8 వార్డ్ అధ్యక్షుడు తొండిపల్లి గిరి హృదయ పూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.చల్లా నరసింహారెడ్డి ఇలాంటి జన్మదిన వేడుక ఎన్నో జరుపుకోవాలని రాజకీయంగా మరెన్నో సాధించాలని ఆకర్షించారు.ఈ కార్యక్రమం లో తొండిపల్లి గిరి 8వ వార్డు అధ్యక్షుడు,బాకీ సాల్మన్ ఇందిరమ్మ సభ్యులు,బాకీ ప్రకాష్, కప్పల కర్ణాకర్,అక్కంగారి గిరి పాల్గొన్నారు

# తోటి ఆధ్యాపకుడికి ఆర్థిక సాయం అందజేసిన 'టీఎస్ టీసీఈఏ'

**-ప్రమాదానికి గురై సిటీ న్యూరో కేర్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న మహేశ్వర్**

**హైదరాబాద్, సెప్టెంబర్ 14 (ప్రజా జ్యోతి) :** ఇటీవల కాలేజ్ నుండి ఇంటికి వచ్చే సమయంలో ఘటకేసర్ ప్రాంతంలో ప్రమాదానికి గురైన వీబీఐటీ ఇంజనీరింగ్ కాలేజీలో ఎంబిఎ డిపార్ట్మెంట్ లో పనిచేస్తున్న తమతోటి అధ్యాపక మిత్రుడు డా.మహేశ్వర్ కు తెలంగాణ స్కూల్స్, టెక్నికల్ కాలేజెస్ ఎంప్లాయిస్ అసోసియేషన్(టీఎస్ టీసీఈఏ) రాష్ట్ర అధ్యక్షుడు అయినేని సంతోష్ కుమార్ ఆధ్వర్యంలోని అధ్యాపక బృందం వారి కుటుంబ సభ్యులను కలిసి రూ.45 వేల ఆర్థిక సహాయం చెక్ రూపంలో అందజేసింది. ఉప్పల్ లోని సిటీ న్యూరో కేర్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న మహేశ్వర్ ను ఆదివారం కలిసి పరామర్శించి,



అతనికి హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం అధ్యాపకులందరి సహాయంతో సాయమం దించి, త్వరగా కోలుకోవాలని ప్రార్థించారు. వీబీఐటీ కాలేజ్ యాజమాన్యం స్పందించి వెంటనే వారికి నిబంధనల ప్రకారంగా ఉన్న ఇన్సూరెన్స్ ను క్లెయిమ్ చేసి అధ్యాపకుడికి అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్ టీసీఈఏ నాయకులు డి.శ్రీనివాస్, బి.అనంత రామ్, కె.రాజు తదితరులు పాల్గొన్నారు.

# స్వాతంత్ర్యానికి ప్రాణత్యాగం చేసిన వీరుల చరిత్ర ప్రతి తరానికి తెలియాలి

**- బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడరి జంగయ్య యాదవ్**



**మహేశ్వరం, సెప్టెంబర్ 14,(ప్రజా జ్యోతి)** భారతీయ జనతా పార్టీ మహేశ్వరం మండల కార్యాశాల బిజెపి రాష్ట్ర శాఖ, జిల్లా శాఖ పిలుపుమేరకు భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగాలి భారతీయ జనతా పార్టీ సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 02.వరకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సేవా పక్షం మండల స్థాయి కార్యక్రమాల నిర్వహణ గురించి ఆదివారం నాడు మండలంలోని దుబ్బచర్ల గ్రామంలో లక్ష్మీనర్సింహ స్వామి ఆలయంలో అధ్యక్షులు తెల్గమల్ల యాదిష్ ఆధ్వర్యంలో కార్యక్రమలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడరి జంగయ్య యాదవ్ రావడం జరిగింది. సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా అమర వీరుల త్యాగాలను స్మరించుకోవాలని బీజేపీ పిలుపునిచ్చారు. అధ్యక్షులు ఆధ్వర్యంలో జరిగిన సేవా పక్వాడా కార్యశాల కార్యక్రమంలో ముఖ్య అతిథిగా జంగయ్య యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "హైదరాబాద్ విమోచనకు, తెలంగాణ స్వాతంత్ర్యానికి ప్రాణత్యాగం చేసిన వీరుల చరిత్ర ప్రతి తరానికి తెలిసి తీరాలి. నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ప్రజలు చేసిన పోరాటం వల్లే తెలంగాణకు స్వేచ్ఛ లభించింది. ఈ చరిత్రను కొత్త తరాలకు చేరవేయడం ప్రతి ఒక్కరి బాధ్యత" అని అన్నారు. అలాగే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75వ జన్మదినం మరియు తెలంగాణ విమోచన దినోత్సవాన్ని పురస్కరించుకుని సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు సేవా కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. 75వ మోడీ జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి 75 మంది యువత రక్తదానం చేయాలని కోరారు. అదేవిధంగా, సెప్టెంబర్ 17 విమోచన దినోత్సవం సందర్భంగా ప్రతి బూత్లో జాతీయ పతాకం ఎగురవేయాలని, స్వాతంత్ర్య పోరాట స్ఫూర్తిని ప్రజల్లో నింపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి మిద్దె సుదర్శన్ రెడ్డి ,సేవాపక్షం ఉస్తావాల జిల్లా కన్వీనర్ అనంతయ్య గౌడ్,మండల సేవాపక్షం కన్వీనర్ సిద్దోజు మాధవ చారి,కో కన్వీనర్ అయిల్ల యాదయ్య గౌడ్,జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి సుదర్శన్ యాదవ్ రాష్ట్ర గిరిజన మోర్చా నాయకులు దేశ్యనాయక్,మంత్రి ముత్యం,కాసాని వెంకటేష్ గౌడ్,మండల బీజేపీ సర్పంచులు బుగ్గని పాల్గొన్నారు.

# వృద్ధులు వితంతుల వికలాంగుల సమావేశంలో పాల్గొన్న ఎమ్మార్పీఎస్ మహేశ్వరం మండల అధ్యక్షుడు ఎర్ర గణేష్ మాదిగ

**మహేశ్వరం, సెప్టెంబర్ 14,(ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం సుబాన్ పూర్ గ్రామంలో ఎమ్మార్పీఎస్ మహేశ్వర మండల అధ్యక్షుడు ఎర్ర గణేష్ మాది ఆధ్వర్యంలో వృద్ధులు వితంతుల వికలాంగుల సమావేశం నిర్వహించడం జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ మహేశ్వరం మండల ఇన్చార్జి బక్కని రవి మాదిగ మాట్లాడుతూ రేపు జరిగే మహేశ్వరం తాసిల్దార్ కార్యాలయం ముట్టడి అన్ని గ్రామాల నుంచి వృద్దులు వితంతువులు వికలాంగులను పెద్ద ఎత్తున తరలించి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికల హామీ ప్రకారం వికలాంగుల పెన్షన్ 6000, ఇతర ఆసరా పెన్షన్లు 4000, తీవ్ర వైకల్యం గల వికలాంగులకు 15000, వెంటనే ఇవ్వాలి ఆమె ఇచ్చిన తేదీ నుండి బకాయిలతో సహా చెల్లించాలి ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకున్న కొత్త పెన్షన్ దారులు అందరికీ దరఖాస్తు చేసుకున్న తేదీ నుండి మంజూరు చేయాలి లేకపోతే వృద్దులు వితంతువులు వికలాంగుల సత్త ఏందో త్వరలోనే చూపిస్తాం



ఈ కార్యక్రమంలో వర్కల్ కుమార్ ఎర్ర వెంకటయ్య వర్కర్ మస్తాన్ సిద్దాపురం కమలమ్మ వర్కల సుమతి ఎర్ర సరోజ సుభద్ర ఎర్ర రజిని ఎర్ర నీలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## గొర్రెలు దొంగిలింత.. పోలీసులకు ఫిర్యాదు

యాచారం, సెప్టెంబర్ 14 (ప్రజాజ్యోతి): ఒకటి కాదు, రెండూ కాదు ఏకంగా 40 గొర్రెలను గుర్తు తెలియని వ్యక్తులు అపహరించారు. గొర్రెలను అపహరించిన సంఘటన నందివనపర్తిలో జరిగింది. మండల పరిధిలోని నందివనపర్తికి చెందిన ఇచ్చా బీరప్పకు చెందిన 40 గొర్రెలను శనివారం రాత్రి దొడ్లో ఉంచారు. రోజు మాదిరిగా తెల్లవారేసరికి లేచి చూడగా దొడ్లో గొర్రెలు మాయమయ్యాయని విచారం వ్యక్తం చేశారు. గుర్తు తెలియని వ్యక్తులు ఎవరో గొర్రెలను దొంగిలించారని ఆవేదన వ్యక్తం చేశారు. గొర్రెల్ని దొంగిలించిన వారిపై చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలన్నారు. గొర్రెల దొంగిలింతపై పోలీసులకు ఫిర్యాదు చేశామని బీరప్ప చెప్పారు.



# ధ్యానం మానవులను ఆరోగ్యంగా ఉంచుతుంది

- ఆందోళలను అదుపులో ఉంచేందుకు ధ్యానం దివ్య ఔషధం
- పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ సతీమణి జమున



**శామీర్పేట్, సెప్టెంబర్ 14,(ప్రజాజ్యోతి)**ధ్యానం మనసును శాంతపరిచి మనలో దాగివున్న అనంతమైన శక్తిని,యుక్తిని గుర్తించడంలో సహాయపడుతుందనీ మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ సతీమణి జమున అన్నారు.ఆదివారం తూముకుంట మున్సిపాలిటీ పరిధిలోని హార్ట్ ఫుల్ నెస్ సంస్థ, శ్రీరామ చంద్ర మిషన్ కో ఆర్డినేటర్ అర్చన, మేనేజర్ సత్యేంద్ర ప్రకాష్ ఆధ్వర్యంలో మూడుచి ంతల పల్లి మున్సిపాలిటీ కేశవరం లో ద్యానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధి గా ఈటెల రాజేందర్ సతీమణి జమున పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ధ్యానం చేయడం వల్ల మనసు ఆరోగ్యంగా ఉంటుందాన్నారు.ధ్యానం చేయడం మొదట్లో కష్టమనిపించినా ఆ తర్వాత సాధనతో సులభమవుతుందన్నారు. ధ్యానం చేయడం వల్ల జీవితంలో ముందుకు సాగడానికి కావల్సిన సామర్థ్యం చేకూరుతుందనీ, సంపూర్ణ ఆరోగ్యానికి యోగా, ధ్యానం, ప్రాణాయామం ముఖ్యమైనవన్నారు.

**ధ్యానం ఒక మతం కాదు**

ప్రతి మతంలో ధ్యానానికి మూలాలు ఉన్నాయి. ప్రతి మతం ప్రేమ, కరుణ, శాంతి సేవలను అందిస్తాయి. జీవితాన్ని నిలబెట్టేవి నిజమైన ఆధ్యాత్మిక విలువలే అన్నారు. ధ్యానం వల్ల ఆధ్యాత్మిక, ధార్మిక, మానవీయ విలువలు ఇనుమడిస్తాయి. ధ్యానం మనిషి శారీరక, మానసిక ఆరోగ్యంలో గుణాత్మక మార్పులు తెస్తుందనీ ఆమె అన్నారు. ఈ ధ్యానోత్సవంలో ఉమ్మడి శామీర్ పేట మండలం లోని లక్ష్మాపూర్, మూడు చింతల పల్లి, కేశవరం జగన్ గూడ, లాల్ గాడి మలక్ పేట, అద్రాస్ పల్లి, అలియాబాద్, పొన్నాల్, బొమ్మరాసిపేట తదితర గ్రామాలకు చెందిన 300 మంది ఈ ధ్యానంలో పాల్గొన్నారు. అనంతరం ధ్యాన కేంద్రంలో కోఆర్డినేటర్ అర్చన, ఆశ్రమ మేనేజర్ సత్యేంద్ర ప్రకాష్ లు మాట్లాడుతూ,.. ఈ ధాన్యం పొందడానికి తూముకుంట పురపాలక సంఘం లోని శ్రీ రామచంద్ర మిషన్ లో సంప్రదించాలని సూచించారు. మూడు రోజులు ధాన్యంలో పాల్గొనాలని, ఈ ధాన్యాన్ని ఉచితంగా నేర్పించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మూడు చింతలపల్లి పురపాలక సంఘం బిజెపి అధ్యక్షులు తప్పెట్ల నరేందర్ గౌడ్, లక్ష్మాపూర్ మాజీ సర్పంచ్ సింగం ఆంజనేయులు, జగన్ గూడ మాజీ ఉపసర్పంచ్ నరేందర్ రెడ్డి, స్పీకర్లు, వాలంటరీలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వానికి - ప్రజలకు వారధిగా పత్రికలు ఉండాలి

- మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేఎల్ఆర్
- సామాజిక మాధ్యమాలు విలువలు పాటించాలి.
- 24/7 వృత్తి ధర్మం పాటించే కలం వీరులు తగ్గారు
- యూట్యూబ్ ఛానళ్ల నియంత్రణ కంటే సామాజిక బాధ్యత ఉండాలి.
- టి డబ్ల్యూ జె ఎఫ్ రంగారెడ్డి జిల్లా జర్నలిస్టు సంఘంతో కె ఎల్ ఆర్ ఇష్టాగోష్ఠి



**మహేశ్వరం, సెప్టెంబర్ 14,(ప్రజా జ్యోతి)** సమాజంలో ఓటే వజ్రాయుధం అధికారం, పదవులు ఎప్పుడూ శాశ్వతం కాదని ఎన్నోసార్లు ప్రజలు నిరూపించారని కాంగ్రెస్ నేత కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు.అంతగొప్ప సామాజిక బాధ్యత కలిగిన మరో అక్షర ఆయుధం పత్రికలు – మీడియా అన్నారు.దురదృష్టవశాత్తు నేటి సమాజంలో విలువలు, బాధ్యతలు మరిచి బ్రేకింగ్ లకే ఎక్కువ ప్రాధాన్యత ఇస్తూ ఓ వర్గానికే కొమ్ము కాస్తున్నాయని లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం నాడు తుక్కుగూడ కాంగ్రెస్ కార్యాలయంలో టి డబ్ల్యూ జేఎఫ్ రంగారెడ్డి జిల్లా 3వ మహాసభకు ముఖ్య అతిథిగా రావాలని మీడియా ప్రతినిధులు ఆయన్ను కలిశారు.ఈ సందర్భంగా కేఎల్ఆర్ జర్నలిస్టు సంఘాలతో కాసేపు చిట్ చాట్ గా మాట్లాడారు. ఇండ్లు, స్థలాలు, అక్రిడేషన్స్, ప్రభుత్వ సంక్షేమ పథకాల అన్నింటికీ మీడియా మిత్రులు అర్హులేనన్నారు. పేద, మధ్య తరగతి వారే ఎక్కువ మంది ఈ వృత్తిలో కొనసాగుతున్నారని చెప్పారు.ఈనెల 26న కందుకూరు వేదికగా జరిగే రంగారెడ్డి జిల్లా జర్నలిస్టు సంఘాల సమావేశానికి రాష్ట్ర మంత్రులను ఆహ్వానించేందుకు ప్రయత్నిస్తానని కేఎల్ఆర్ హామీ ఇచ్చారు.సమాజంలో ఇన్వెస్ట్ గేషన్ జర్నలిజం తగ్గి... బ్రేకింగ్ న్యూస్ లకు ప్రాధాన్యం పెరిగిందన్నారు. సోషల్ మీడియా, సెల్ ఫోన్ చేతిలో ఉండటం వల్ల చెడు ప్రచారం త్వరగా వ్యాప్తి చెందుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. అన్ని కోణాల్లో విచారించి వార్తలు రాస్తే ప్రజలకు, ప్రభుత్వానికి మేలు జరుగుతుందని కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి స్పష్టంచేశారు.ఈ కార్యక్రమంలో టి డబ్ల్యూ జె ఎఫ్ రంగారెడ్డి జిల్లా జర్నలిస్టు అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా చల్లా నరసింహారెడ్డి జన్మదిన వేడుకలు

- జన్మదిన వేడుకల్లో పాల్గొన్న
- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి
- ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్



**మహేశ్వరం, సెప్టెంబర్ 14,(ప్రజా జ్యోతి)** టియూఎఫ్ఐడిసి చైర్మన్ రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి పుట్టిన రోజు సందర్భంగా కర్మన్ ఘాట్ ఆంజనేయ స్వామి టెంపుల్ కమిటీ చైర్మన్ ఇదులకంటి సత్య నారాయణ రెడ్డి స్వాగతం పలికి సన్నాయి మేళాలతో స్వామి వారి ఆలయంలో కి తీసుకువెల్లి ప్రత్యేక పూజలు నిర్వహించి వేద పండితులు ఆశీర్వచనం తీసుకోవడం జరిగింది తదుపరి చంద్ర గార్డెన్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన పుట్టిన రోజు కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మండల పార్టీ నాయకులు జిల్లా కమిటీ నాయకులు జిల్లా సీనియర్ నాయకులు సుమారుగా పది వేలసంఖ్యలో వచ్చి కేక్ లు స్వీట్స్ భారీ గజమాలలతో శుభాకాంక్షలు తెలపడం జరిగింది ,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ , స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి ,ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్, విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ అన్వేష్ రెడ్డి,గడ్డి అన్నారం మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధు సుధన్ రెడ్డి,మోస్ట్ బ్యాకర్డ్ క్లాసెస్ చైర్మన్ ముంగి జైపాల్ రెడ్డి, హస్తకళ కార్పొరేషన్ చైర్మన్ నాయుడు సత్యనారాయణ స్టేట్ యూత్ ప్రెసిడెంట్ జక్కిడి శివ చరణ్ రెడ్డి ,ఎల్ బి నగర్ కంటెస్టేడ్ ఎమ్మెల్యే మధుయాష్కి గౌడ్,శేరీలింగంపల్లి కంటెస్టెడ్ ఎమ్మెల్యే జగదీశ్వర్ గౌడ్ ,రంగారెడ్డి మాజీ జిల్లా చైర్ పర్సన్ తీగల అనిత రెడ్డి, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ మల్లేష్ ముదిరాజ్, మహేశ్వరం మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణ నాయక్, స్టేట్ స్పోక్ పర్సన్ సతీష్,పీసీసీ జనరల్ సెక్రటరీ ఏనుగు జంగారెడ్డి, మీర్ పేట మాజీ కార్పొరేటర్స్ లోకల్ నాయకులు మరియు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పార్టీ మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొని పెద్ద ఎత్తున పుట్టిన రోజు వేడుకలు నిర్వహించారు

## చిన్నారులను ఆశీర్వదించిన మీర్పేట్ బిజెపి అధ్యక్షుడు పసునూరి బిక్షపతి చారి



**మహేశ్వరం, సెప్టెంబర్ 14,(ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా కేశంపేట్ మండలం గ్రామ వాస్తవ్యులు నారాయణగిరి మాధవాచారి రత్నమ్మ దంపతుల కుమారుడు ఆంజనేయులు భానుప్రియ దంపతుల కుమార్తె లు వైష్ణవి. ఐశ్వర్య సారీ ఫంక్షన్ సరదా గార్డెన్ కేశంపేట్ లో జరిగిన శుభ కార్యక్రమంలో మీర్పేట్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షుడు మాజీ కార్పొరేటర్ పసునూరి బిక్షపతి చారి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం సీనియర్ నాయకులు కలకొండ శ్రీనివాస చారి, ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ గన్నోజు శ్రీనివాస చారి, దేవోజు హరినాథ్ చారి , కాసోజు విక్రమాచారి కుటుంబ సభ్యులు బంధుమిత్రులు పాల్గొని చిన్నారులను ఆశీర్వదించడం జరిగింది.. పిలవగానే వచ్చి తన కూతుర్లను ఆశీర్వదించినందుకు ఆంజనేయులు దంపతులు బంధుమిత్రులకు కుటుంబ సభ్యులకు ధన్యవాదాలు తెలియజేయడం జరిగింది.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి



**మహేశ్వరం, సెప్టెంబర్ 14,(ప్రజా జ్యోతి)** మహేశ్వరం నియోజవర్గం ఇన్చార్జి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి తుక్కుగూడ క్యాంప్ కార్యాలయంలో నేదునూరు గ్రామానికి వచ్చిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేయడం జరిగింది. ఆనెగోని రవీందర్ గౌడ్, నారాయణ గౌడ్ 60 వేలు, బద్దుల మహేందర్ యాదవ్, రాములు యాదవ్ 59 వేలు, గంగుల స్రవంతి, రామ్ రెడ్డి. 60 వేలు మల్దేవి మమత, కుమార్ 30 వేల రూపాయలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కందుకూరు మండలం మాజీ వైస్ ఎంపీపీ గంగుల శమంత ప్రభాకర్ రెడ్డి,కందుకూరు మండలం ఇందిరమ్మ కమిటీ కోఆర్డినేటర్ యండి అఫ్జల్ బేగ్, పిఎసిఎస్ డైరెక్టర్ సాదా పాండురంగారెడ్డి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సోలిపేట అమరేందర్ రెడ్డి,ఇంద్రకంటి రాకేష్ గౌడ్,వరికుప్పల బాబు, అంకగల్ల దర్శన్,గడిగే రాములు గౌడ్, పడుమటి సురేందర్ రెడ్డి,గ్రామ అధ్యక్షులు బొర్ర సురేష్ మరియు ఇందిరమ్మ కమిటీ డైరెక్టర్ నీరటి నాగరాజు,మైనారిటీ అధ్యక్షులు యండి పర్వేజ్, నాయకులు దేవరకొండ రాములు, యండి అజారుద్దీన్, గుమ్మడి సాయి కిరణ్ రెడ్డి, ఆనేగోని శ్రీనివాస్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## స్కేటింగ్ తో ఏకాగ్రత పెరుగుతుంది

**మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కేఎల్ఆర్**
**చిన్నారులకు ఆటలు- పాటలు ఎంతో ముఖ్యం**
**రంగారెడ్డి- హైదరాబాద్ జిల్లాల స్కేటింగ్ పోటీలు ప్రారంభించిన కె ఎల్ ఆర్**



**మహేశ్వరం , సెప్టెంబర్ 14,(ప్రజా జ్యోతి)** చిన్నారుల శరీరక ధృడత్వం, మానసిక ఉల్లాసం పెరిగేందుకు ఆటలు-పాటలు ఎంతో ముఖ్యమని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు.ుక్కుగూడ కేఎల్ఆర్ వెంచర్ లో ప్రారంభమైన రంగారెడ్డి జిల్లా స్కేటింగ్ పోటీలను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ చదువుతోపాటు ధృడమైన శరీర ఆరోగ్యం విద్యార్థులకు ఎంతో ముఖ్యమన్నారు. ఆటలతో ఏకాగ్రత, పోటీతత్వం, లక్ష్యంపై గురి, చదువుపై శ్రద్ధ పెరుగుతుందన్నారు. హైద్ రాబాద్ %-% రంగారెడ్డి జిల్లాల చిన్నారులకు స్కేటింగ్ పోటీలను సంయుక్తంగా నిర్వహించారు. ఏజ్ 6 %-% అండర్ 18 విద్యార్థులు 500 మంది వరకు పోటీల్లో పాల్గొన్నారు. ఉత్సాహభరిత వాతావరణంలో సాగిన స్కేటింగ్ పోటీల్లో తల్లిదండ్రులు, స్థానిక కాంగ్రెస్ నాయకులు పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు.

# వృత్తి విద్య కళాశాలల బంద్ కు ఎస్ఎఫ్ఐ మద్దతు

## విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం రియంబర్స్మెంట్ విడుదల చేయాలి ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి సి. అనిల్

**కొడంగల్ సెప్టెంబర్ 14 ప్రజా జ్యోతి న్యూస్ :** ప్రవేట్ ఇంజనీరింగ్, ఫార్మా, నర్సింగ్, ఎంబీఏ, ఎంసీఏ వృత్తి విద్య కాలేజీల ఫీజు రియంబర్స్మెంట్ పదివేల కోట్ల రూపాయల బకాయిలు ప్రభుత్వం విడుదల చేసేవరకు నిరవధిక బంద్ పాటిస్తామని ఉన్నత విద్య సంస్థల ఫెడరేషన్ పిలుపునిచ్చిందని ఈ బంద్ కు ఎస్ఎఫ్ఐ పూర్తి మద్దతు తెలియజేస్తున్నామని ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి సి. అనిల్ అన్నారు, ఆదివారం కోడంగల్ లోని ఆయన విలేకరులతో మాట్లాడుతూ వృత్తి విద్య కాలేజీలకు ప్రభుత్వం నుండి రావలసిన పదివేల కోట్ల రూపాయల ఫీజు రియంబర్స్ మెంట్ బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు, ప్రైవేటు వృత్తి విద్య కళాశాలల ఫెడరేషన్ డిమాండ్ ను ప్రభుత్వం అంగీకరించి ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలన్నారు, కాలేజీ యజమాన్యాలు నిరవధిక బంద్ పిలుపునివ్వడంతో వేలాదిమంది విద్యార్థుల భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం పడుతుందని ప్రభుత్వం సమస్యను తక్షణమే పరిష్కరించి విద్యార్థుల భవిష్యత్తుకు ఇబ్బందులు కాకుండా చూడాలన్నారు, ప్రభుత్వం బకాయిలు చెల్లించకపోతే విద్యారంగం తీవ్ర సంక్షోభంలోకి వెళు తుందన్నారు, ప్రభుత్వం వెంటనే రియంబర్స్మెంట్ విడుదల చేసి విద్యార్థులు నష్టపోకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు, కళాశాలల యాజమాన్యాలతో చర్చలు జరిపి పేద విద్యార్థులకు చూడాలన్నారు, ఫీజులను ఎత్తివేసేందుకు ప్రభుత్వం కుట్రలు మానుకోవాలన్నారు.

# ఘనంగా మిలాద్ నునబి పండుగ సందర్భంగా ర్యాలీ



**లాలాల్ సెప్టెంబర్ 14 ప్రజా జ్యోతి** యలల మండల పరిధిలోని దేవనూరు గ్రామంలో ఆదివారం మిలన్ నబి పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు పెద్దపులి ఖాసిం ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందూ ముస్లింలు అన్నదమ్ముల్లాగా ప్రతి సంవత్సరం దేవనూరు గ్రామంలో అన్ని పండుగలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు గణపతుల నిమజ్జనం సందర్భంగా పండుగను వాయిదా వేసుకుని ఈరోజు నిర్వహించడం జరిగిందని తెలిపారు ఈ ర్యాలీ సందర్భంగా గ్రామంలో అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది హిందూ ముస్లిం ఆ పండగ కాకుండా క్రైస్తవులు నిర్వహించే పండుగలు కూడా గ్రామస్తులు అందరము ఐక్యమత్యంగా కుల మతాల కచ్చితంగా పండుగ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు ఈ ర్యాలీకి సహకరించిన ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రీనివాస్ చారి తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు వెంకటయ్య గౌడ్ పాషా మైబు తదితరులు పాల్గొన్నారు

# మున్నూర్ సోమరం గ్రామాన్ని సందర్శించిన బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు,



**ధారూర్ సెప్టెంబర్ 14(ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని మున్నూర్ సోమరం గ్రామంలో మిషన్ భగీరథ నీళ్లు రాక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పట్లోళ్ల శ్రీకాంత్ రెడ్డి,సీనియర్ నాయకుడు వేణుగోపాల్ రెడ్డి,మండల నాయకులతో కలిసి ఆదివారం మున్నూర్ సోమారం గ్రామాన్ని సందర్శించి ప్రజల సమస్యలను అడిగి తెల ుసు ఓకున్నారు.గ్రామంలో నీరు రాకపోవడంతో ఊరి చివర ఉన్న చేతిపంపు నుండి నీటిని తీసుకొస్తున్నామని ప్రజలు తెలిపారు.ట్యాంకర్ ద్వారా నైనా నీరు సరఫరా చేయమని అడిగితే ట్రాక్టర్ డిజిల్ లేదని అధికారులు చెబుతున్నారని ప్రజలు తెలిపారు.దీంతో తామే తలాయిన్ని డబ్బులు వేసుకొని డీజిల్ పోయించి నీటి ట్యాంకర్ ను తెచ్చుకున్నామని గ్రామస్తులు తెలిపారు.గ్రామంలో మురుగునీరు రోడ్లపైనే పారుతుందని గ్రామపంచాయతీ సిబ్బంది చెత్తను తీసుకువెళ్లడం లేదని, దీంతో విష జ్వరాలు వచ్చి ఇబ్బందులకు గురవుతున్నామని మండల నాయకులకు మహిళలు తెలిపారు.వీరి వెంబడి మైనార్టీ నాయకుడు ఆఫీస్,మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ అంజయ్య,బీఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు నర్సిములు,మాజీ సర్పం చ్ రాములు,సీనియర్ నాయకుడు రాంచంద్రయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు

# మొబైల్ షాప్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి



**పరిగి, సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి) :**పరిగి పట్టణంలోని యం సి సి కాంప్లెక్స్ లో నూతన ఏ స్టార్ మొబైల్ షాప్ ను ఆదివారం పరిగి ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా షాప్ యాజమాని అస్లం పాషాను శుభాకాంక్షలు తెలుపుతూ యువత వ్యాపారంలో రాణించి ఇతరులకు ఉపాధి అవకాశాలు ఇవ్వడం మంచి విషయమని అని అన్నారు. అనంతరం షాప్ యజమాని అస్లం పాష ఎమ్మెల్యే టి రామ్మోహన్ రెడ్డి ను కాలువ కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమం లో మార్కెట్ కమిటీ చైర్మన్ భూమన్నగారి పరుషురాం రెడ్డి, వైస్ చైర్మన్ అయ్యూబ్, బిసి సంక్షేమ సంఘం జాతీయ కార్యదర్శి హనుమంతు ముదిరాజ్, సయ్యద్ సర్వర్ తదితరులు పాల్గొన్నారు.

# పరిగి మండలంలో గ్యాస్ సిలిండర్ల అక్రమ దందా

## అధికారుల నిర్లక్ష్యం, నష్టపోతున్నా ప్రజలు



**పరిగి, సెప్టెంబర్ 15 (ప్రజాజ్యోతి) :**పరిగి మండలంలో గ్యాస్ సిలిండర్ల విక్రయాల్లో జరుగుత ున్న అక్రమాలు సామాన్య ప్రజల జీవితాలను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయని పరిగి హ్యూమన్ రైట్స్ పబ్లిక్ ప్రొటెక్షన్ సర్వీస్ (హెచ్ ఆర్ పిఎస్) ఆరోపించింది. ప్రభుత్వం నిర్ణయించిన ధర ప్రకారం కమర్షియల్ సిలిండర్ (19 %ఎస్త్ర%) ధర ?1835, డొమెస్టిక్ సిలిండర్ (14.2 %ఎస్త్ర%) ధర ?913.50. అయినప్ప టికీ, అనేక ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు, టీ స్టాళ్లు, హెూటళ్లు రెస్టారెంట్లు మొద ులగునవి తక్కువ ధర కారణంగా చట్ట విరుద్ధంగా డొమెస్టిక్ సిలిండర్లు వాడుతూ, వ్యాపార అవసరా లకు వినియో స్తున్నారని ఒక పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ పరిస్థితి వలన ఒకవైపు కమర్షియ ల్ సిలిండర్లకు డిమాండ్ తగ్గిపోతుండగా, మం ోవైపు డొమెస్టిక్ సిలిండర్లను బ్లాక్‌లో నిల్వ చేసి, అధిక ధరలకు విక్రయించే అక్రమ వ్యాపారం విస్తరిస్తో ం దని తెలిపారు. ఇలాం టి పరిస్థితులపై సంబంధిత అధికారులు పెద్దగా స్పందించకపోవడం వల్ల సాధారణ వినియోగదారులు నష్టపోతున్నారని అన్నారు.ఈ అక్రమ విని యోగాన్ని ప్రోత్సహిస్తూ, కొంతమంది వ్యాపారులు డొమెస్టిక్ సిలిండర్లను బ్లాక్‌లో నిల్వ చేసి అధిక ధరలకు విక్రయిస్తు న్నారు. సంబంధిత అధికారులు పట్టనట్లు వ్యవహరిం ుస్తున్నారని ఆరోపించారు. అదే విధంగా, ఈ ఫాస్ట్ ఫుడ్ సెంటర్లు, హెూటళ్లు గ్యాస్ వినియోగం మాత్రమే కాకుండా పరిశుభ్రతలో కూడా నిర్లక్ష్యం చూపుతున్నాయి. కస్టమర్ల ఆరోగ్యాన్ని విస్మరించి మురికిగా వంటగదులు నడపడం, నాసిరకం ఆహారాన్ని విక్రయించడం రోజురోజుకి పెరుగుతోంది. మున్సిపల్ కమిషనర్ ఈ అంశంపై దృష్టి పెట్టి, ఆహార నాణ్యత తనిఖీలు, శుభ్రత ప్రమాణాలపై కఠిన పరిశీలలు చేయాలని మేము డిమాండ్ చేశారు. హ్యూమన్ రైట్స్ పబ్లిక్ ప్రొటెక్షన్ సర్వీస్ (హెచ్ ఆర్ పిఎస్) డిమాండ్లు

1. పరిగి మండలంలో డొమెస్టిక్ సిలిండర్లను బ్లాక్‌లో విక్రయిస్తున్న వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలి.
2. హెూటళ్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లలో కమర్షియల్ సిలిండర్లు తప్పనిసరిగా వాడేలా కఠిన నియంత్రణలు అమలు చేయాలి.
3. మున్సిపల్ కమిషనర్ ప్రత్యక్షంగా ఆహార నాణ్యత మరియు పరిశుభ్రత తనిఖీలు చేయాలి.
4. వినియోగదారులు ఎక్కడైనా అధిక ధరలకు సిలిండర్లు విక్రయిస్తే వెంటనే లీగల్ మెట్రాలజీ మరియు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేయాలి.హ్యూమన్ రైట్స్ పబ్లిక్ ప్రొటెక్షన్ సర్వీస్ ప్రజల హక్కుల పరిరక్షణ కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తుందని, ఈ అంశంలో అధికారులు తక్షణమే న్యాయపూర్వక చర్యలు తీసుకోవాలని, లేదంటే పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమం చేపడతామని హెచ్చరించారు.

# విద్యార్థులను విద్యకు దూరం చేస్తారా.?

## -గోవింద్ నాయక్ ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర కార్యదర్శి భారత్ ముక్తి మోర్చా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్



**పరిగి, సెప్టెంబర్ 14 (ప్రజాజ్యోతి) :**తెలంగాణ రాష్ట్రంలో పేద విద్యార్థులకు ఫీజు రియింబర్స్మెంట్ చెల్లించకుండా విద్యకు దూరం చేసే కుట్ర జరుగుతున్న దని ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర కార్యదర్శి భారత్ ముక్తి మోర్చా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోవింద్ నాయక్ అన్నారు. బకాయిలు చెల్లించక పోవడంతో యా జమాన్యాలు కళాశాలలు మూసివేస్తాము అని అంటుంటే విద్య శాఖ భాధ్యతలు చేపడుతున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏం చేస్తున్నారాని ప్రశ్నిం చారు. వెంటనే బకాయిలో ఉన్నా ఫీజు రియాంబర్స్మెంట్ చెల్లించాలని, హాస్టల్ లలో వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. పెద్ద కాంట్రాక్టర్ల బిల్లులు చెల్లిస్తున్న ప్రభుత్వం ఫీజు రియాంబెర్స్మెంట్ చెల్లించకపోవడం ఏంది అని ప్రశ్నించారు. వెంటనే చెల్లించని యెడల రాష్ట్రం లో అన్ని ప్రజా సంఘాల ఆధ్వర్యంలోవిద్యార్థుల కోసం రాష్ట్రం బంద్ కు పిలుపునిస్తాము అని అన్నారు.

# రోడ్ల పైన పారుతున్న మురుగునీరు

## -రోడ్లపైన విచ్చలవిడిగా చెత్త డంపింగ్



**తాండూర్ సెప్టెంబర్ 14 ప్రజా జ్యోతి :-** సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం కారణంగా రోడ్లపైనే మురుగునీరు నిలిచిపోతుంది. దీంతో దోమలు, పందులు చేరిపోయి రహదారి అంతా మురికి కోపంగా మారిందని పలువురు విమర్శిస్తున్నారు. అదే రోడ్డు మీద కళాశాలకు పాఠశాలకు వెళ్లే విద్యార్థులు రోజు తీవ్రమైన దుర్వాసన మధ్యన రాకపోకలు సాగిస్తున్నారు. ఇలాగే ఉంటే దోమల బెడదతో విషపూరితమైన రోగాల బారిన పడక తప్పదని పలువురు ఆందోళన వ్యక్తపరుస్తున్నారు. ఆసుపత్రి ఆవరణతో పాటుగా నర్సింగ్ కళాశాల ప్రాంతాలన్నీ పూర్తిగా అధ్వానంగా మారిపోయా యని విమర్శలు ఉన్నాయి. నర్సింగ్ కళాశాల ప్రాంగణంలో ఎమర్జెన్సీ వాహనాలు సైతం పార్కింగ్ చేయడంతో దోమల బాధలు భరించలేకపోతున్నట్లు చెప్తున్నారు. రోగాలు వస్తే కానీ ఆసుపత్రికి వస్తారు ఆలా కాకుండా ఆసుపత్రికి వస్తేనే రోగాలను తీసుకెళ్లే ఘటనలు ఇక్కడ కనిపిస్తున్నాయని పలువురు చెప్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఆసుపత్రి రోడ్ల పైన మురుగునీరు ప్రవహించకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



# ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైంది

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

**కొడంగల్ సెప్టెంబర్ 14 ప్రజా జ్యోతి న్యూస్ :** ఉపాధ్యాయ వృత్తి ఎంతో పవిత్రమైనదని విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్ది వారిని సమాజంలో ఉత్తమ పౌరులుగా చేసేది గురువులేనని అలాంటి ఉత్తమ ఉపాధ్యాయులకు వికారాబాద్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కోడంగల్ కు చెందిన ఉపాధ్యాయులు భాకారం మల్లయ్య, యేసు రత్నం లను ఘనంగా శాలువాతో సన్మానించి, ప్రశంస పత్రంతో ఘనంగా సత్కరించారు.

